RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY

VOLUME : 15 ISSUE : 318 CHIEF EDITOR : KANCHERLA SANDEEP KUMAR VISAKHAPATNAM 7-6-2025 Pages 8 Rs: 2-00

సంపుటి : 15 సంచిక : 318 చీఫ్ ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ విశాఖపట్నం 7-6-2025 పేజీలు 8 రూ. 2.00

విలేకరులు కావలెను

సిటిజన్ టైమ్స్

CITIZEN TIMES TELUGU DAILY

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణ అన్ని జిల్లాలలో ఉన్న

మండలలా వారీగా రిపోర్టర్‌లు, ఇంఛార్జ్‌లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9966447776, 9100468696.



## పాక్ ఉక్కిరిబిక్కిరి.. భారత్‌కు లేఖల వెల్లువ!

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆ నిర్ణయాన్ని పునః సమీక్షించాలని కోరుతూ భారత్‌కు ఇప్పటివరకు నాలుగు లేఖలు రాసింది. ఒక లేఖను మే నెల ప్రారంభంలో రాయగా.. మిగతా మూడింటిని 'ఆపరేషన్ సిందూర్' తర్వాత రాసిందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు పాక్ జలవనరుల శాఖ నుంచి ఈ లేఖలు వచ్చినట్లు తెలుస్తోంది. సింధూ జలాలు నిలిపివేస్తే పాక్‌లో తీవ్ర దుర్భిక్షం నెలకొంటుందంటూ ఓ లేఖలో పాక్ పేర్కొన్నట్లు గతంలో మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ విషయంలో చర్చించేందుకు పాక్ సిద్ధంగా ఉందని వాటి సారాంశం. ప్రోటోకాల్‌లో భాగంగా ఈ అంశాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది. అయితే, రక్తం, నీరు రెండూ కలిసి ప్రవహించలేవంటూ.. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాని మోదీ ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనే అని పేర్కొన్న సంగతి విధితమే.

**ఏమిటీ ఒప్పందం..?**

ఏప్రిల్‌లో పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత నుంచి భారత్-పాక్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన తెలిసిందే. సింధూ, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి వరల్డ్ బ్యాంకు మధ్యవర్తిత్వంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఒప్పందం 1960లో కుదిరింది. ఈ ఒప్పందంపై నాటి భారత ప్రధాని నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంతకాలు చేశారు. ఈ తరువాయి 2లో..

# చినాబ్‌పై చికుబుకు..

## ప్రపంచంలోనే ఎత్తైన వంతెనను ప్రారంభించిన మోదీ

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**


శతాబ్దపు కల నేటితో సాకారమైంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చి బ్రిడ్జి అయిన చినాబ్ ఉక్కు వంతెనను ప్రధాని మోదీ శుక్రవారం ప్రారంభించారు. కట్‌ఢా నుంచి కశ్మీర్‌కు వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా ఆ వంతెన అందుబాటులోకి వచ్చింది. అత్యంత దుర్లభమైన శివాలిక్, పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న బ్రిటీష్ కాలం నాటి ప్రణాళిక ఇప్పటికి కార్యరూపం దాల్చింది. అలాగే కట్‌ఢాలో రూ.46వేల కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. కట్‌ఢా-శ్రీనగర్ మధ్య రైలుకు ఆయన జెండా ఊపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెన (కేబుల్ బ్రిడ్జి)ను కూడా ప్రారంభించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రధాని జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఉధంపూర్‌లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన మోదీ.. వంతెన ప్రారంభానికి ముందు దానిని పరిశీలించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, రైల్వే



మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా చినాబ్, అంజీ వంతెనలపై పరుగులు తీసిన వందేభారత్ రైలులో మోదీ ప్రయాణించారు. అనంతరం మోదీ కట్‌ఢాలో బహిరంగ ర్యాలీలో పాల్గొంటారు. ఉగ్రదాడి నేపథ్యంలో భారీ స్థాయిలో భద్రతా బలగాలను మోహరించారు.

**చినాబ్ వంతెన ప్రత్యేకతలివీ..**

రైలు మార్గం ద్వారా కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే ప్రాజెక్టులో ఈ వంతెన భాగం. చినాబ్ నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తులో దీన్ని నిర్మించారు. దీని పొడవు 1,315 మీటర్లు. ఇప్పటివరకు చైనాలోని బెయిపాన్ నదిపై ఉన్న షుబాయ్ రైల్వే వంతెన (275 మీటర్లు ఎత్తు) పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. పారిస్‌లోని తరువాయి 2లో..



# ఆర్బీఐ గుడ్ న్యూస్..

**తగ్గనున్న ఇంటి, ఇతర రుణాల ఈఎంఐలు**

ఆర్బీఐ కీలక వడ్డీ రేటు 0.50 శాతం కట్

నూతన రెపో రేటు 5.5 శాతంగా నిర్ణయం

ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన కమిటీ భేటీ

భారత్ వృద్ధి కొనసాగుతుందని ధీమా

ద్రవ్య విధాన కమిటీలో ఏకగ్రీవంగా ఆమోదం




**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

దేశ ప్రజలకు, ముఖ్యంగా రుణ గ్రహీతలకు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) గుడ్ న్యూస్ చెప్పింది. కీలకమైన రెపో రేటును గణనీయంగా తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక తరువాయి 2లో..

## బనకచర్ల ప్రాజెక్టుకు

# త్వరలో టెండర్లు



**జలవనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**బనకచర్ల ప్రాజెక్టు భూసేకరణకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచనలు**

**బనకచర్లను అంగీకరించేది లేదంటున్న తెలంగాణ ప్రభుత్వం**

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో ఏపీ సీఎం చంద్రబాబు నేడు సమీక్ష నిర్వహించారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి అటవీ-పర్యావరణ తరువాయి 2లో..

# ఛత్తీస్ గఢ్ లో నేడు కూడా కాల్పుల మోత...

మరో మావోయిస్టు అగ్రనేత మృతి

ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు

తెలంగాణ మావోయిస్టు నేత మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్ మృతి

భాస్కర్ తలపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్టు ప్రకటన

మృతుడు ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచరా వాసి

ఘటనా స్థలంలో ఏకే-47 తుపాకీ స్వాధీనం



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

గత కొన్ని రోజులుగా మావోయిస్టులకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల కాలంలో జరిగిన తరువాయి 2లో..

## ఏడేళ్ల తర్వాత విజయవంతంగా

# మెగా డీఎస్సీ చేపట్టాం

రాష్ట్ర చరిత్రలో తొలిసారి 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ

ఏటా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నిర్ణయం

నూరు శాతం అక్షరాస్యతే లక్ష్యంగా 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం

నైపుణ్యం యాప్ ద్వారా యువతకు శిక్షణ, ఉద్యోగావకాశాలు

విశ్వవిద్యాలయాలకు ఏకీకృత చట్టం, వీసీల నియామకాల వేగవంతం

త్వరలో 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటుకు చర్యలు



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

నేటి నుంచి ఏపీలో డీఎస్సీ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సమూల మార్పులకు నాంది పలుకుతూ, రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ చేపట్టడం ఒక చారిత్రక ఘట్టమని రాష్ట్ర అభివర్ణించారు. ఉండవల్లిలోని తన నివాసంలో తరువాయి 2లో..

## చంపేస్తామంటూ ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు

# బెదిరింపులు

ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు హత్య బెదిరింపు

పొరుగున ఉన్న ఘజియాబాద్ పీసీఆర్‌కు ఆగంతకుడి ఫోన్

గురువారం రాత్రి 11 గంటలకు బెదిరించి, ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిన దుండగుడు

సీఎం భద్రతను శుక్రవారం కట్టుదిట్టం చేసిన పోలీసులు

ఫోన్ సిమ్ కార్డు యజమాని గుర్తింపు, దర్యాప్తు ముమ్మరం

గతంలోనూ ఢిల్లీ సీఎంలపై దాడుల ఘటనలు

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. దాంతో, అధికారులు అప్రమత్తమయ్యారు. ఆమె భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ నగర పోలీసు కంట్రోల్ రూమ్‌కు (పీసీఆర్) గురువారం రాత్రి ఓ ఆగంతకుడు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడినట్లు ఓ అధికారి వెల్లడించారు. ఘజియాబాద్ నగర డిప్యూటీ తరువాయి 2లో..



భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక 'బక్రీద్'

ముస్లిం సోదరసోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు.



భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు... భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని..దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని నేను ఆకాంక్షిస్తున్నాను.

డా.సందీప్ కుమార్ , ఎడిటర్, సిటిజన్ టైమ్స్ దిన పత్రిక.

## ఎడిటోరియల్

# ఈ జూన్ 12 చాలా స్పెషల్ గురూ..!

జూన్ 12.. ఎప్పుడూ వచ్చేదే కావొచ్చు.. కానీ, ఈ సారి కాస్త స్పెషల్ అంట.. ఏటా జూన్ 12న స్కూల్స్ తెరచుకుంటాయి. తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పడతాయి. అయితే ఈ సారి ఆ అవసరం ఉండదని అంటోంది ఏపీలోని కూటమి ప్రభుత్వం.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు తీసుకుని ఈ జూన్ 12న రెండో ఏడాదిలోకి అడుగు పెట్టనున్నారు. 97 శాతం స్ట్రైక్ రేటుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ నెల 12న గ్రాండ్ గా సెలబ్రేట్ చేయాలని చూస్తోంది. అందుకోసం చాలా ఏర్పాట్లు చేస్తోంది. దీంతో ఈ నెల 12న మామూలుగా ఉండదు గురూ అంటూ హోప్స్, హైప్స్ క్రియేట్ చేస్తోంది. ఏపీలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన రికార్డు చంద్రబాబు సొంతం. ఇక గత ఏడాది జరిగిన ఎన్నికల్లో చిరస్మరణీయ విజయం సాధించిన చంద్రబాబు.. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. తన మంత్రివర్గంలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కు ప్రాధాన్యమిచ్చారు. ఈ ఇద్దరూ కలిసి ఏడాది పాలనలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లామని చెబుతున్నారు. గత ప్రభుత్వం ధ్వంసం చేసిన ఆర్థిక వ్యవస్థకు జీవం పోయడంతోపాటు విధ్వంసం నుంచి వికాసం వైపు పయనిస్తున్నామని ప్రచారం చేస్తున్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 పెట్టుకుని మరో పాతికేళ్లు అధికారం చలాయించాలని చూస్తున్న కూటమి నేతలు.. తమ ప్రభుత్వం ఏర్పడిన 12వ తేదీన ప్రజలు అంతా పండగ చేసుకోవాలని సూచిస్తున్నారు. ఏటా సంక్రాంతి, దసరా, దీపావళి వస్తుంటాయి.. ఈ ఏడాది ఆ మూడు పండగలు ఒకేసారి వచ్చాయన్నంత సంబరం చేసుకోవాలని కూటమి నేతలు పిలుపునిస్తున్నారు. దీంతో జూన్ 12న గ్రాండ్ గా సెలబ్రేట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. గత ఏడాది ప్రభుత్వం ఏర్పడిందనే ఆనందంతో కూటమి నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటే ఈ సారి ప్రజలంతా వేడుక చేసుకోవాలని పిలుపునిస్తున్నారు. దీంతో జూన్ 12న తల్లికివందనం పథకం అమలు చేయడంతోపాటు అన్నదాతా సుఖీభవ పథకం నిధులను ఆ రోజే విడుదల చేస్తారని చెబుతున్నారు. ఈ రెండు పథకాలతో ప్రతి ఇంటా కనీసం 30 నుంచి 40 వేల ప్రయోజనం దక్కుతుందని కూటమి కార్యకర్తలు చెబుతున్నారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎందరు పిల్లలు చదువుకుంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా అన్నదాతా సుఖీభవ పథకంలో రైతుల అకౌంట్లకు తొలివిడత రూ.5 వేలు చొప్పున జమ చేసే అవకాశం ఉందంటున్నారు. మరోవైపు గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన అభివృద్ధిని ప్రజలకు అందజేయాలనే లక్ష్యంతో జూన్ 12న గ్రామ గ్రామ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని, రోడ్లు, కాలువలు, సామాజిక భవనాలు వంటి గ్రామస్థాయి కనీస అవసరాలపై దృష్టి పెట్టి ఆయా పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. ఇటు సంక్షేమం, అటు అభివృద్ధి ఒకేసారి పట్టాలెక్కించి ప్రజలకు నిజమైన వేడుక పరిచయం చేయాలని కూటమి ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని అంటున్నారు.

# ఆర్బీఐ గుడ్ న్యూస్..

పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) ఈ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో కొత్త రేటు 5.5 శాతానికి చేరింది. ఈ నిర్ణయం వల్ల దీర్ఘకాలిక రుణాలు, ముఖ్యంగా గృహ రుణాలు తీసుకున్న వారికి ఈఎంఐల భారం తగ్గే అవకాశం ఉంది.

**ఏకగ్రీవ నిర్ణయంతో ఆమోదం**

ప్రతి రెండు నెలలకోసారి జరిగే ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా తీసుకున్నట్లు ఆర్బీఐ వర్గాలు వెల్లడించాయి. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుత ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిరేటు అంచనాలు, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలపై లోతైన చర్చ జరిగిన అనంతరం వడ్డీ రేట్ల తగ్గింపునకు కమిటీ సభ్యులందరూ ఆమోదం తెలిపారు. ఈ తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆర్బీఐ స్పష్టం చేసింది.

**గృహ కొనుగోలుదారులకు ప్రయోజనం**

ఆర్బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రుణగ్రహీతలకు, ప్రత్యేకించి ఇల్లు కొనాలనుకునే వారికి పెద్ద ఊరటనిస్తుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెపో రేటు తగ్గడం వల్ల బ్యాంకులు తాము ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. దీని ఫలితంగా గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలపై నెలవారీ వాయిదాలు (ఈఎంఐలు) తగ్గుముఖం పడతాయి. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచి, ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిస్తుందని భావిస్తున్నారు.

**ప్రపంచ సవాళ్లున్నా భారత్ వృద్ధిపథంలోనే: ఆర్బీఐ గవర్నర్**

ఈ సందర్భంగా ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక పరిస్థితి ఇంకా కొంత బలహీనంగానే ఉందని, ప్రపంచ వాణిజ్య అంచనాలను కూడా తగ్గించారని గుర్తుచేశారు. అయినప్పటికీ, భారతదేశం వేగంగా వృద్ధి చెందుతూనే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "భారతదేశ ఆర్థిక బలానికి ఐదు కీలక రంగాల్లోని పటిష్టమైన ఆర్థిక స్థితిగతులే కారణం. భారత ఆర్థిక వ్యవస్థ స్థానిక, విదేశీ పెట్టుబడిదారులకు అపారమైన అవకాశాలను అందిస్తోంది. మనం ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్నాం, భవిష్యత్తులో మరింత వేగంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం" అని గవర్నర్ సంజయ్ మల్హోత్రా వివరించారు. ఈ నిర్ణయం దేశ ఆర్థిక ప్రగతికి మరింత దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏడేళ్ల తర్వాత విజయవంతంగా

# మెగా డీఎస్సీ చేపట్టాం

పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, వయోజన విద్య, సమగ్ర శిక్షా విభాగాల ఉన్నతాధికారులతో సుమారు నాలుగు గంటల పాటు సాగిన సుదీర్ఘ సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటనలు చేశారు. ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టామని అన్నారు. పకడ్బందీగా పరీక్ష ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు తెలుపుతున్నానని వివరించారు. ఇకపై ప్రతిఏటా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు. పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించామని... మొట్టమొదటి సారిగా 4 వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించామని చెప్పారు. "రాబోయే నాలుగేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను దేశానికి ఆదర్శంగా నిలపడమే మా లక్ష్యం" అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను కూడా పారదర్శకంగా, ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా నిర్వహిస్తున్నామని, వేలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. రాష్ట్రంలో నూరు శాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా "అక్షర ఆంధ్ర" కార్యక్రమాన్ని మిషన్ మోడ్‌లో చేపట్టనున్నట్లు మంత్రి ప్రకటించారు. "ప్రస్తుతం రాష్ట్రంలో 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు వారిలో 81 లక్షల మంది నిరక్షరాస్యులు ఉండటం ఆందోళనకరం. రాబోయే మూడేళ్లలో అక్షరాస్యతలో దేశంలోనే తొలి మూడు రాష్ట్రాల్లో ఏపీ ఒకటిగా నిలవాలి" అని అధికారులకు నిర్దేశించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు "నైపుణ్యం" యాప్‌ను మరింత పటిష్టం చేయాలని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు రూపొందించాలని స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులకు సూచించారు. ఉన్నత విద్యలో సంస్కరణల దిశగా, విశ్వవిద్యాలయాలన్నింటికీ ఒకే ఏకీకృత చట్టం తీసుకురానున్నట్లు తెలిపారు. వైస్ ఛాన్సలర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని, విద్యార్థులు క్యాంపస్ నుంచి బయటకు వచ్చేసరికి ఉద్యోగ నైపుణ్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. దీనితో పాటు, రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం కేంద్రాలను వీలైనంత త్వరగా ప్రారంభించి, ఆటిజంతో బాధపడుతున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులకు చేయూతనివ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, వివిధ విభాగాల డైరెక్టర్లు, కమిషనర్లు పాల్గొన్నారు.

## చంపేస్తామంటూ ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు

# బెదిరింపులు

కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిటీ) తెలిపిన వివరాల ప్రకారం, గురువారం రాత్రి 11 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి పీసీఆర్‌కు ఫోన్ చేసి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపుతామని బెదిరించాడు. ఆ తర్వాత వెంటనే తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన ఘజియాబాద్ పోలీసులు, తమ అంతర్రాష్ట్ర సమన్వయ విభాగం ద్వారా ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించారు. బెదిరింపు కాల్ వచ్చిన ఫోన్ నంబరుకు చెందిన సిమ్ కార్డు యజమానిని టెలికాం సంస్థ సహకారంతో గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అయితే, గురువారం రాత్రి 11 గంటల నుంచి ఆ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో, నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ బెదిరింపు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తా భద్రతా వలయాన్ని పటిష్టం చేయడంతో, ఆమె బహిరంగ కార్యక్రమాలు, ప్రజలతో సమావేశాలపై ఈ ప్రభావం చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రులపై ఇలాంటి బెదిరింపులు, దాడులు జరగడం కొత్తేమీ కాదు. గతంలో కూడా పలుమార్లు ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. 2019లో, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ ఆటోరిక్షా డ్రైవర్ చెంపదెబ్బ కొట్టారు. ఎన్నికల హామీలు నెరవేర్చలేదనే కోపంతో ఆ వ్యక్తి ఈ దాడికి పాల్పడ్డాడు. అంతకుముందు, 2016లో ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియంలో జరిగిన ఓ అధికారిక కార్యక్రమంలో కేజ్రీవాల్‌పై కొందరు నల్ల సిరా చల్లారు. నగరంలో సీఎన్‌జీ వాహనాలకు స్టిక్కర్లు జారీ చేయడంలో కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ పంజాబ్‌కు చెందిన ఓ సంస్థకు చెందిన మహిళ ఈ దాడి చేసింది. అప్పుడు కేజ్రీవాల్ తన ప్రభుత్వం అమలు చేసిన "సరి-బేసి" వాహన నియంత్రణ విధానం విజయంపై బహిరంగ సభలో ప్రసంగిస్తున్నారు. ఇక, 2025 ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో కూడా కేజ్రీవాల్ భద్రతకు సంబంధించి ఓ ఆందోళనకర ఘటన జరిగింది. ఢిల్లీలోని మాల్వియా నగర్ కాలనీలోని సావిత్రి నగర్ ప్రాంతంలో ఆయన పాదయాత్ర చేస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆయనపై ఓ ద్రవ పదార్థాన్ని విసిరారు. ప్రస్తుత బెదిరింపు ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# "రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత?పల్లా శ్రీనివాసరావు? ఎవరో సీఎం చంద్రబాబు నాయుడు నిర్ధారించాలి":తెలుగు శక్తి అధ్యక్షులు బలుసు వెంకటరామ్!

**విశాఖపట్నం,సిటిజన్ టైమ్స్, జూన్ 06**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా శాంతి భద్రతలు గాడి తప్పుతున్నాయని చట్టాలను పోలీసులే అమలు చేస్తే ఇంక న్యాయ స్థానాలతో పని ఏముందని తెలుగు శక్తి అధ్యక్షులు,స్వర్ణాంధ్ర ఎంటర్ ప్రైజెస్ అధినేత బలుసు వెంకటరామ్(బీవీ రామ్)రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు,పెందుర్తి నియోజకవర్గంలోనున్న" పెందుర్తి ప్రెస్ క్లబ్"లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో బీవీ రామ్ మాట్లాడుతూ తెనాలిలో యువకులను బహిరంగంగా రోడ్డుపై కూర్చోబెట్టి చితక బాధడం న్యాయమా?పోలీసులు నడిరోడ్డుపై శిక్ష విధించడం అత్యంత దారుణమని,ఆ యువకులు ఎంత పెద్ద తప్పు చేసిన అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలి గానీ,ఇలా అవమానకరంగా నడిరోడ్డుపై శిక్ష విధించడం చాలా అన్యాయమని,ఇప్పుడు పెళ్లి కావాల్సిన ఆ ఇంటి ఆడపిల్లలను ఎవరు పెళ్ళి చేసుకుంటారని,బహిరంగంగా నడిరోడ్డుపై ఇటువంటి సంఘటన జరిగితే,ఆ అమ్మాయిలను ఎవరైనా వివాహం చేసుకుంటారా అని బీవీ రామ్ సూటిగా ప్రశ్నించారు?,ఈ అమానూషమైన అత్యంత హేయమైన చర్యను రాష్ట్ర హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత సమర్థించడం విడ్డూరంగా ఉందని..ఆమెకు కూడా పెళ్లికి ఎదిగిన పిల్లలున్నారని గుర్తు



చేశారు,సామాన్యులకే భద్రత కల్పించలేని ఇవ్వలేని పోలీస్ యంత్రాంగం..ఈనెల 21వ తేదీన భారతదేశాన్ని"విశ్వ గురు"గా విశ్వవ్యాప్తంగా మలిచిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ విశాఖపట్నం వస్తే..తగిన భద్రతను కల్పించగలరా అనే అనుమానాన్ని తెలుగు శక్తి అధ్యక్షులు బలుసు వెంకటరామ్(బీవీ రామ్)పాత్రికేయుల సాక్షిగా వ్యక్తంచేశారు,సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అనుచరులు వందమందికి పైగా నాపై దాడికి పాల్పడ్డారని,ఇదే విషయాన్ని గాజువాక పోలీసులకు పిర్యాదు చేసినా,నగర పోలీస్ కమీషనర్ డాక్టర్.శంకబ్రత భాగ్చీ దృష్టికి తీసుకువెళ్లినా కేసును నమోదు చేయలేదని,మనుషుల్ని చంపేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు,"విజనరీ నేత"తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..రాష్ట్ర హోం మంత్రి ఎవరో నిర్ధారించి ప్రజలకు తెలియజేయాలని బీవీ రామ్ డిమాండ్ చేశారు,రాష్ట్ర హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత అని అనుకుంటున్నామని, అయితే టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అనుచరులు మాత్రం కాబోయే హోం శాఖామాత్యులని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని, ఈ విషయంపై హోం శాఖామాత్యులు ఎవరన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు తెలియజేయాలని బీవీ రామ్ కోరారు. ఇప్పటికే పల్లా అనుచరులు ఓ మాఫియాలా తయారై దందాలు చేస్తున్నారని,ఈ ప్రస్తుత పరిస్థితిలో వారి చేతికి హోం మంత్రి పదవి ఇస్తే..యావత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అరాచకంగా మారుతుందని తెలుగు శక్తి అధ్యక్షులు,స్వర్ణాంధ్ర ఎంటర్ ప్రైజెస్ అధినేత బలుసు వెంకటరామ్(బీవీ రామ్)రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

## మొదటి పేజీ తరువాయి

# 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాక్ నుంచి భారత్‌కు మూడు లేఖలు

డీల్ ప్రకారం సింధూ ఉప నదుల్లో తూర్పున ప్రవహించే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్‌కు హక్కులు లభించాయి. సింధూ నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పేందుకు భారత ప్రభుత్వం సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# చినాబ్‌పై చికుబుకు..

ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. అతివేగం, భూకంపాలు, వరదలు, బాంబు పేలుళ్లను సైతం తట్టుకునేలా అత్యాధునిక సాంకేతికతతో దీనిని నిర్మించారు. దీని ప్రారంభంతో జమ్మూ నుంచి శ్రీనగర్‌కు ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది. ఈ వంతెన జీవితకాలం దాదాపు 120 ఏళ్లు అని ఇంజినీర్లు చెప్తున్నారు. దీనిపై గరిష్ఠంగా 100కి.మీ. వేగంతో రైలు వెళ్లే అవకాశం ఉంది. 1.31 కి.మీ. మేర విస్తరించిన దీని నిర్మాణానికి కేంద్రం సుమారు రూ.1,486 కోట్లు ఖర్చు చేసింది. అలాగే 28వేల టన్నుల ఉక్కును వినియోగించినట్లు తెలుస్తోంది. 2002లో అటల్ బిహారీ వాజ్‌పేయీ హయాంలో ఈ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. అంటే ఇప్పుడు 23 ఏళ్ల తర్వాత ఇది పూర్తయింది.

# బనకచర్ల ప్రాజెక్టుకు త్వరలో టెండర్లు

అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితరాలు అన్నీ అనుకున్న సమయానికల్లా జరగాలని, భూసేకరణకు కూడా సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ విధానంలో పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని చెప్పారు. అలాగే, టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం ఈ నెలాఖరు కల్లా పూర్తి కావాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

**బనకచర్లకు రుణ సమీకరణ ఇలా...**

జలహారతి కార్పొరేషన్ కింద పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా, దీనికోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం ప్రతిపాదనలు పంపించింది. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే రూ.81,900 కోట్ల వ్యయంలో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు సమకూర్చుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు, హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఓవైపు, బనకచర్ల ప్రాజెక్టును అంగీకరించలేది లేదని తెలంగాణ ప్రభుత్వం తెగేసి చెబుతున్న నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ఛత్తీస్ గఢ్ లో నేడు కూడా కాల్పుల మోత...

ఎన్ కౌంటర్లలో మావోయిస్టు అగ్రనేతలు మృతి చెందడం తెలిసిందే. తాజాగా మరో మావోయిస్టు అగ్రనేత హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య తీవ్రస్థాయిలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మావోయిస్టు పార్టీకి చెందిన కీలక నేత, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్ (45) మృతి చెందినట్లు అధికారులు ధృవీకరించారు. మృతుడు భాస్కర్ స్వస్థలం తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మండలం పరిధిలోని పొచరా గ్రామంగా గుర్తించారు. వివరాల్లోకి వెళితే, బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ సమీపంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), కోబ్రా (కమెండో బెటాలియన్ ఫర్ రెజల్యూట్ యాక్షన్) దళాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు తారసపడిన మావోయిస్టులు కాల్పులకు దిగారు. అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరపడంతో ఇరువర్గాల మధ్య కొంతసేపు భీకర పోరు నడిచింది. కాల్పులు ముగిసిన అనంతరం ఘటనా స్థలంలో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టగా, ఒక మావోయిస్టు మృతదేహాన్ని గుర్తించారు. మృతుడిని తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్‌గా నిర్ధారించారు. భాస్కర్ తలపై రూ.25 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. ఘటనా స్థలం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌తో మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయింది. ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉండే అవకాశం ఉండటంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు.

# చంద్రబాబు చొరవతో ఉత్తరాంధ్రాకి మహర్దశ

### జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి

### రైల్వే జోన్ విశాఖ కే మణిహారం

### యువతకి ఉపాధి అవకాశాలు



**జగదాంబ, సిటిజన్ టైమ్స్, జూన్ 06:**

ఈ రోజు ఒక శుభదినం అని రాష్ట్ర కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్ గా సందీప్ మధుర్ నియ మించారని ఈ దక్షిణ కొస్తా రైల్వే జోన్ రావడం వల్ల మన రాష్ట్ర యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు వస్తాయిని చెప్పారు దక్షిణ కొస్తా రైల్వే జోన్ ఏర్పాటు కావడం వల్ల స్థానిక అవసరాలు తగినట్టుగా రైల్ తెప్పించుకోవచ్చు ఇక్కడ ఉన్న వ్యవసాయ దారులకు జోన్ ఏర్పాటు కావడం వల్ల వ్యవసాయ మత్స్య ఉత్పత్తులు రవాణాకు అద్భుత అవకాశాలు వస్తాయని తెలిపారు దక్షిణ కొస్తా రైల్వే జోన్ ఏర్పాటు వల్ల డి అర్ ఎం వ్యవస్థలు ఏర్పడతాయని అన్నారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలిపారు త్వరలో దక్షిణకొస్తా రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ వస్తోంది విశాఖలో ఐటి కంపెనీలు వస్తున్నాయి త్వరలో విశాఖ కు మెట్రో వస్తోంది విశాఖలో ఒక రీజినల్ రింగ్ వస్తుంది రాంబిల్లి కొత్తవలస ప్రాంతాల ను కలుపుతూ ఈ రింగ్ రోడ్ వెళ్తుందని అన్నారు రాష్ట్రానికి 72000 వేల కోట్లు విలువైన జాతీయ రహ దారులు వచ్చాయని చెప్పారు.

# బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**– ఈ నెల 7 వ తేదీన బక్రీద్ పండుగ**

**– మండలంలో ఆయా గ్రామాల ముస్లిం మతపెద్దలకు ఎస్సై రజియా సుల్తానా దిశానిర్దేశం...**



**సిటిజన్ టైమ్స్ నాగులుప్పలపాడు జూన్ 6**

బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రజియా సుల్తానా సూచించారు. జిల్లా ఎస్పీ ఏఆర్.దామోదర్ గారి ఆదేశాల మేరకు గురువారం నాగులుప్పలపాడు మండల పరిధిలోని ఆయా గ్రామాల ముస్లిం మతపెద్దలతో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై రజియా సుల్తానా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన జరుపుకోనున్న బక్రీద్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. మసీదు మరియు ప్రతి ఈద్గా ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలని మతపెద్దలను ఎస్సై కోరారు. ఎలాంటి గొడవలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ వారు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామ స్థాయిలో ఏమైనా సమస్యలుంటే మా పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని ఎస్సై కోరారు. ముఖ్యంగా మండలంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ ను అమలు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ క్రమంలో ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై రజియా సుల్తానా హెచ్చరించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఏమైనా సందేహాలు ఉన్నా, ఎలాంటి సమాచారం అయినా 100 కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

### ఎంఈఓ చెప్యాల శ్రీనివాస్ గౌడ్

**సిరిసిల్ల, సిటిజన్ టైమ్స్, జూన్ 06**

తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వపాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కందికట్కూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ వసతులను తల్లితండ్రులకు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గ్గాలమ్మ ఆలయంలో విశేష పూజలు, ప్రత్యేక పూజలు

### ఆలయ ప్రాంగణంలో (250) రెండు వందల యాభై మందికి అన్న ప్రసాదం

**మధురవాడ, సిటిజన్ టైమ్స్, జూన్ 06:**

చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం గ్రీష్మ ఋతువు జ్యేష్ట మాసం శుక్ల పక్షం ఏకాదశి శుక్రవారం సందర్భంగా ఉదయం అమ్మవారికి నిత్య అర్చనలతో ప్రారంభమై కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు నిర్వహించి కర్పూర హారతి నీరాజన మంత్ర పుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, పి.యం.పాలెం నుండి, మధురవాడ ప్రాంతం నుండి భక్తులు సంబరంతో ఆలయానికి ఊరేగింపుగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యక పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో దీపారాధన సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సంద ర్భంగా లక్ష్మీవానిపాలెం వాస్తవ్యులు సగురుపిల్లి అప్పలరాజు, శివ కుమార్ , వెంకట భాస్కర్ సోదరులు ఆర్థిక సహాయంతో పులిహోర ప్రసాదం ఏర్పాటు చేయగా అమ్మవారికి నివేదించి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు ప్రతీ శుక్రవారం కనీసం వంద మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సంకల్పంలో భాగంగా 4వ శుక్రవారం ఈరోజు చంద్రంపాలెం వాస్తవ్యులు పిల్లా వెంకటరమణ, అక్కమ్మల కుమారులు సురేష్



దంపతులు , దుర్గారావు దంపతులు ఆర్థిక సహాయంతో ఆలయంలో (250) రెండు వందల యాభై మంది భక్తులకు, పేదలకు అన్న ప్రసాదం (అన్నసంతర్పణ) నిర్వహించారు ఈరోజు అన్నదాత పిల్లా వెంకట రమణ,శ్రీదుర్గాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, జాయింట్ సెక్రటరీ పిల్లా మోహన్ శివకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బంక వాసు, సభ్యులు పోతిన పైడిరాజు, పిల్లా రమణ , పొట్నూరి హరికృష్ణ, మరుపిల్లి ఆనంద్, కేశనకుర్తి అప్పారావు చంద్రంపాలెం గ్రామ పెద్దలు పీస రామారావు ముఖ్య సభ్యులు పిల్లా పోతరాజు, జగుపిల్లి అప్పారావు, పిల్లా వెంకటరమణ, వాండ్రాసి అప్పారావు, పిల్లా అప్పన్న, యం.వెంకటరావు, పిల్లా రామారావు, సుందర శ్రీను, శంకాబత్తుల శ్రీను, పోతిన రాంబాబు సేవకులు తదితరులు పాల్గొన్నారు.



# 5వ వార్డు అభివృద్ధికి సహకరించండి

### వార్డు ప్రజలకు మౌలిక వసతుల కల్పన,స్మశాన వాటికలు,చెరువుల అభివృద్ధి తక్షణం నిర్వహించండి.

### వార్డ్ సమస్యల పైన కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన మొల్లి హేమలత.



**మధురవాడ, సిటిజన్ టైమ్స్, జూన్ 06:**

శుక్రవారం జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ మొల్లిహేమలత 5వ వార్డ్ అభివృద్ధికి సహకరించాలని జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ అయిన కలెక్టర్ ఎం.ఎన్.హరేంద్ర ప్రసాద్ కు వినతి పత్రం అందించి వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించి వార్డ్ అభివృద్ధికి సహకరించాలని కోరారు ముఖ్యమైన సమస్య: శారదానగర్ కాలనీ కొండ ఎగువ ప్రాంతం నుండి రాజీవ్ గృహకల్ప కాలనీ బస్టాప్ కు వెళ్లేందుకు రోడ్డు బొట్టవాని పాలెం,సాయిరాంకాలనీ, మారికవలస రాజీవ్ గృహ కల్ప,బోరవానీపాలెం,పరదేశిపాలెంలలో గల స్మశానవాటిక ల అభివృద్ధి పరచాలని నగరంపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు అభివృద్ధి పనులు సత్వరమే ప్రారంభించాలని రాజీవ్ గృహకల్ప జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. కాలనీలలో యూజీడి సమస్య పరిష్కారానికి గత కౌన్సిల్ సమావేశాల్లో నిధులు మంజూరైన ఇంతవరకు పనులు కాలేదని,వెంటనే పనులు జరిగేటట్లు పరిష్కార మార్గం చూపాలని మారిక వలస గ్రామంలో ఉన్న పార్కు స్థలము ఆక్రమణకు గురి కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని వైయస్సార్ కాలనీ,జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం.కాలనీలకు స్మశాన వాటిక ఏర్పాటుకు స్థలాలను ఏర్పాటు చేయాలని బొట్ట వానిపాలెం చెరువు సర్వే నెంబర్ 61,నగరంపాలెం సర్వే నెంబర్ 51చెరువులు ఆక్రమణకు గురికాకుండా ప్రజల అవసరాలకు అను గుణంగా అభివృద్ధి పరచాలని మారికవలస నుండి నేషనల్ హైవే వరకు ఉన్న బీటీ రోడ్డు త్వరిత గతిన పునఃనిర్మించ వలసిందిగా కార్పొరేటర్ మొల్లి హేమలత కోరారు మరియు 5వ వార్డులో అధిక జనాభా విస్తీర్ణం దృష్ట్యా చాలా పెద్ద వార్డు అయి నందున పారిశుధ్య కార్మికుల కొరత పట్టిపీడిస్తోంది వార్డు లో చాలాచోట్ల పారిశుధ్యం పరిస్థితి అధ్వానంగా ఉంది ముఖ్యంగా డంపింగ్ యార్డ్ కూడా మా వార్డులో ఉన్నందున మా వార్డులో ఉన్న పారిశుధ్య కార్మికులను అక్కడకి తరలించడం జరుగుతుంది స్థానిక కాలనీల లో పారిశుద్య కార్మికుల కొరత ఉన్నందున ప్రజల అవసరార్థం 5వ వార్డులో క్రొత్తగా ప్రతీ సచివాలయానికి అదనంగా ఇద్దరు చొప్పున పారిశుధ్య కార్మికులను నియమించాలని కావున తమరు మరొకమారు మా అభ్యర్ధనను పరిశీలించి త్వరితగతిన పునరుద్ధరణ పనులు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కార్పొ రేటర్ మొల్లిహేమలత కోరారు ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

# పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చి



**ఎంవీపీ కాలనీ, సిటిజన్ టైమ్స్,జూన్ 6**

పారా స్పోర్ట్స్ క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని నగర పోలీస్ కమిషనర్ సీపీ శంఖబ్రత బాగ్చి అన్నారు. ఏపీ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రను ఆర్కే బీచ్ రోడ్ కాళీమాత ఆలయం వద్ద జెండా ఊపి సీపీ బాగ్చి పరస్పోర్ట్స్ ప్రారంభించారు. ముందుగా 2 పోస్టర్ ఆవిష్కరించిన సీపీ, యాత్రలో భాగంగా పారా స్పోర్ట్స్ ప్రతినిధులు, క్రీడాకారులతో కలిసి పాదయాత్రగా వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారా స్పోర్ట్స్ ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో దివ్యాంగులకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఏ సమస్యలైన సరే తన పర్సనల్ నెంబర్ కు ఫోన్ చేసి చెప్పవచ్చని సూచించారు. దివ్యాంగుల్లో ప్రతిభకనబరిచిన వారికి ప్రశంస పత్రాలు, బహుమతులు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో పారా స్పోర్ట్స్లో ఉన్న క్రీడాకారులు మరింతగా ముందుకు సాగాలని కోరారు. పారా స్పోర్ట్స్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు సీతల్ మదన్ మాట్లాడుతూ స్పోర్ట్స్ రంగంలో పారా క్రీడాకారులకు అవకాశాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. జీవో నెంబర్ 04 ద్వారా పారా క్రీడాకారులకు విద్యార్హతను బట్టి ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా మూడు శాతం ప్రభుత్వ ఉద్యోగాలు గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ, డీఎస్సీ, ఎక్సైజ్, ఫారెస్ట్, పబ్లిక్ సెక్టర్ అండర్ టేకింగ్ లోకల్ అర్హత ఆధారంగా ఇస్తున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. స్పోర్ట్స్ పాలసీలో జాతీయ, అంతర్జాతీయ పతాక విజేతలైన పారా క్రీడాకారులకు భారీ నగదు, ప్రోత్సాహాలు అందుతున్నాయన్నారు. యాత్ర అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పలువురు క్రీడాకారులకు పారా స్పోర్ట్స్ ప్రతినిధులను ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ ఎన్ విజయ మోహన్, మురలీకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రామస్వామి, విజయనగరం గౌరవ అధ్యక్షుడు దయానంద, కోఆర్డినేటర్ శివగంగ, పారా స్పోర్ట్స్ ప్రతినిధులు, క్రీడాకారులు, మహిళలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించిన గంటా



**భీమిలి, సిటిజన్ టైమ్స్, జూన్ 06:**

భీమిలి జోన్ 3వ డివిజన్ ఎగువపేట గ్రామం మత్స్యకారుల కుటుంబానికి చెందిన వాసుపల్లి ఆకాశం, శాంతిల కుమారుడు వాసుపల్లి అభినయ్ కి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన 60,000 రూపాయలు చెక్కును భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా అందించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు తెలియజేసారు. వాసుపల్లి అభినయ్ కి ఆరోగ్యం సరిగా లేక విశాఖలో ఉన్న ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారని అన్నారు. అప్పుచేసి బాబును బ్రతికుంచుకోవాలనే తపనతో తల్లిదండ్రులు ఎంతో ఆవేదన చెందారని అన్నారు. పేద కుటుంబంలో పుట్టి పెరిగిన వీరికి ఇలాంటి ఆర్థిక పరమైన ఇబ్బందులు ఇంకా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తాయని అన్నారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిఎమ్ సహాయనిధి ద్వారా పేదల ఆసుపత్రి ఖర్చులు భరించడం కోసం నిధిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. పేద కుటుంబాల్లో నూతన వెలుగులు నింపేందుకు ఈ సిఎమ్ సహాయనిధి తోడ్పాటునిస్తుందని అన్నారు. ఈ సందర్బంగా మా ప్రియతమ నాయకులు, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయడం అది తక్షణమే అమలు అయ్యేవిధంగా చేయడం శుభపరిణామమని అన్నారు. వీరి కుటుంబానికి ఆపన్నహస్తం అందించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మరియు నారా లోకేష్ బాబుకి హృదయపూర్వక ధన్యవాదములు అని గంటా నూకరాజు అన్నారు.

# మత్తుకీ బానిస అయిన వ్యక్తి కి వైద్యం చేయించిన ఏ యూ టీ డి

**సీతమ్మ ధార, సిటీజన్ టైమ్స్, జూన్ :6**

బీహార్ రాష్ట్రం, దర్భంగ జిల్లాలోని సిసవునా గ్రామ నివాసి ఐనా రాంభిహరి (35) ఈ వ్యక్తి మూడు సంవత్సరాల క్రితం ఎవరికి చెప్పకుండా ఇళ్ళు వదిలిపెట్టి లూధియానా వెళ్లి పోయాడు. అక్కడ బిచ్చగాళ్ళ తో సహవాసం చేయడంతో నల్లమందుకి అలవాటు పడటం వలన తన మానసిక ఆరోగ్యం దెబ్బతింది. ఆ నిశాలో ఎక్కడెక్కడో తిరిగి విశాఖపట్నం వచ్చేసాడు. మత్తు మందు కోసం విశాఖలో ఏ.టి.యమ్ లో కొంత డబ్బు చోరీ చేసాడు. అదృష్టవశాత్తు పోలీసుల కంటపడకుండా రోడ్లమీద తిరిగాడు. చివరికి నవంబర్ 2024 లో రైల్వే స్టేషన్లో ఏయూటిడి సిబ్బంది చేసిన రెస్క్యూ ఆపరేషన్లో పట్టుబడ్డాడు. జీవియంసి షెల్టరుకు తరలించి, శ్రద్ధా వారు ఇచ్చిన మెడిసిన్ వాడించి సపర్యలు చేయటంతో రికవరీ అయ్యాడు. రాంబిహారి ను విశాఖ నుంచి నేరుగా తీసుకుని వెళ్లి తన గ్రామంలో తల్లి కౌశల్య ముఖియాకి, సోదరుడు రాజ్ కుమార్ ముఖియాకు క్షేమంగా అప్పగించడం జరిగింది.



# ఎపి సి ఎం, డిప్యూటీ సీఎం లకు గ్రీన్ క్లైమేట్ టీం అభినందనలు

## - గ్రీన్ క్లైమేట్ టీం ఉత్తమ కార్యక్రమాలు రాష్ట్రం అంతా కొనసాగిద్దామన్న సిఎం, డిప్యూటీ సీఎంలు.

## - జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్ జూన్ 06:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లకు అభినందనలు తెలియజేస్తున్నామని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం అన్నారు. శుక్రవారం విశాఖపట్నం లోని ఎంవిపి కాలనీలో ఆయన విలేకరులతొ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గుంటూరు జిల్లా తుల్లూరు మండలం అనంతవరంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలకు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ కు ప్రత్యేక ఆహ్వానం పలికి సంస్థ కార్యక్రమాల ఎగ్జిబిషన్ నిర్వహించమని కోరడం ఆనందదాయకం అన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ నిర్వహిస్తున్న పర్యావరణ కార్యక్రమాల ఎగ్జిబిషన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ లు సంస్థ నిర్వహించిన ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారన్నారు. గ్రీన్ క్లైమేట్ టీం ఉత్తమ కార్యక్రమాలు రాష్ట్రం అంతా కొనసాగిస్తామని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. పర్యావరణ హితంగా జీవించడానికి సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రధానంగా పక్షులు గూళ్ళు పెట్టుకునే చెట్లు పక్షులు వన్యప్రాణులకు ఆహారం ఇచ్చే చెట్లు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, చెట్ల విత్తనాలతో తయారు చేసిన విత్తన బంతులు చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. విత్తన రాఖీలు పర్యావరణ హితంగా ఉన్నాయని దీనిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రమోట్ చేస్తామని, వృక్షా బందన్ కార్యక్రమం గురించి తెలుసుకుని రాష్ట్రంలో వందేళ్ల పై బడిన వృక్షాలను గుర్తించి వృక్షా బందన్ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పి అక్కడికక్కడే అధికారులను ఆదేశించడం ఆనంద దాయకం అని అన్నారు. పిచ్చుకల గూళ్ళు పరిశీలించారని, ఇటీవల విశాఖపట్నం లో జివిఎంసి వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ ముప్పాళ శ్రీను ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పిచ్చుకల గూళ్ళు, ధాన్యం కంకుల కుచ్చులు, అక్కడ కు చేరిన పిచ్చుకల వీడియో లు తన మొబైల్ లో తిలకించారని, శ్రీనివాస్ ను అభినందించారన్నారు. అన్ని పార్క్ ల లో ఇవి ఏర్పాటు చేద్దాం అన్నారని వివరించారు. పర్యావరణ దినోత్సవ వేడుకల క్యాలెండర్ ను పరిశీలించి ఇది విద్యార్థులకు చాలా అవసరం అని పేర్కొన్నారని తెలిపారు. విత్తనాల ప్రదర్శన, విత్తన గ్రామాలు, మన కూరగాయల తోట కార్యక్రమాల చిత్రాలు తిలకించి ఇవి ప్రజలకు బాగా ఉపకరిస్తాయి అన్నారు. ధాన్యం కంకుల కుచ్చులు తయారీ విషయం లో పల్లెల్లో ని ప్రజలకు శిక్షణ ఇవ్వడం ద్వారా వారికి ఆదాయం కల్పిస్తామన్నారు. పర్యావరణ, జీవావరణ దినోత్సవాలు, వన్యప్రాణులు దినోత్సవాలు నిర్వహించిన చిత్రాలు తిలకించి విద్యార్థులకు ఇవి బాగా ఉపకరిస్తాయి అని ఇరువురూ అభినందించారు న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం వివరించారు.

## రైస్ మిల్లులపై రెవెన్యూ మెరుపు దాడి

### భారీ ఎత్తున పిడిఎఫ్ బియ్యం స్వాధీనం



**ఆనందపురం,సిటిజన్ టైమ్స్, జూన్ 06**
భీమునిపట్నం ఆర్డీవో సంగీత్ మాథుర్ ఆదేశాల మేరకు వారితో కలసి ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామం లో గల శ్రీ సాయి రైస్ అండ్ ఫ్లోర్ మిల్ మరియు శ్రీ బాలాజీ మోడరన్ రైసు మిల్లుపై స్థానిక రెవిన్యూ సిబ్బంది ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. ఈ తనిఖీలలో చాలా పెద్ద మొత్తములో ప్రజాపంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమం గా నిల్వవుంచి వాటిని మరలా పాలిషింగ్ చేసి అక్రమం గా బ్లాక్ మార్కెట్ లో తరలించినట్లు గుర్తించారు. సదరు అక్రమం గా నిల్వ ఉంచిన బియ్యం సీజ్ చేసి తగు చర్యల కొరకు జాయింట్ కలెక్టర్ విశాఖపట్నం వారికి నివేదిక పంపడమైనదని తెలిపారు. ఈ సందర్భంగా ఆనందపురం మండల తహసీల్దార్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ బాలాజీ మోడరన్ రైస్ మిల్లు 50వేల ఎనిమిది వందల కిలోలు, శ్రీ సాయి రైస్ అండ్ ఫ్లోర్ మిల్ లో 31, 668 కిలోల పిడిఎఫ్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అంతేగాక బియ్యాన్ని తరలించిన లైలాండ్ లారీ, ఒక ఆటో, మహేంద్ర బొలెరో లగేజ్ క్యారియర్ వ్యాన్ లను కూడా స్వాధీన పరచుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా ఇప్పటికే పలుమార్లు పట్టుబడినప్పటికీ ఆ మిల్లులను శాశ్వతంగా సీజ్ చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. మరి దీనికి అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## రూ. 4 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేసిన గంట

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,జూన్ 6**
సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.4,04,695 చెక్కులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎం.వి.పి. కాలనీలోని ఆయన నివాసంలో శుక్రవారం అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్న భీమిలి నియోజకవర్గానికి చెందిన ఆరుగురి కుటుంబ సభ్యులకు ఈ సాయాన్ని పంపిణీ చేశారు. అనారోగ్యంతో మృతి చెందిన ఎర్ర సూర్యనారాయణ భార్య సత్యవతికి రూ.83,137, బంక దివ్యాన్ష కు రూ. 82,272, వడ్డి శ్రీనుకు రూ.73,886, బుగత నారాయణరావుకు రూ.65 వేలు, వాసుపల్లి అభినయ్ కు రూ. 60 వేలు, మీసాల గగన్ దీప్ నాయుడుకు రూ.40,400 చెక్కులను ఇచ్చారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. కూటమి నాయకులు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, మీసాల సత్యనారాయణ, అప్పలరాజు, అచ్యుతరావు, నాగోతి సత్యనారాయణ, మాన్యాల సోంబాబు తదితరులు పాల్గొన్నారు.



## జీవీఎంసీ కౌన్సిల్లో పలు సమస్యలపై మాట్లాడిన కార్పొరేటర్





**గోపాలపట్నం, సిటిజన్ టైమ్స్, జూన్ 06:**
మహా విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సభలో 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ గారు వార్డులో పలు సమస్యలపై మాట్లాడటం జరిగింది. కార్పొరేటర్ ఇమ్రాన్ మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఎన్నికైన మేయర్ పీలా శ్రీనివాసరావు కి,డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రాజు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ వార్డు అభివృద్ధిలో భాగంగా బీసీ రోడ్డు నుండి సీతారాం నగర్ మధ్య నూతన కల్వర్టు నిర్మాణం చేయాలని బాలచెరువు రోడ్డుకు కూడలి నుండి ఇరువైపుల డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని పలుమార్లు తెలియజేసిన కూడా స్పందన లేకపోవడం అలాగే వాణిజ్య,వ్యాపారాలు,కూరగాయల మార్కెట్లు వల్ల నిత్యం చెత్త పేరుకుపోవడం వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు వాటిల్లకుండా సానిటరీ సిబ్బందిని పెంచాలని ముఖ్యంగా ఈ మధ్య కాలంలో కణితిరోడ్డు విస్తరణ పనులు పూర్తయిన కూడా కూరగాయల వ్యాపారులు మళ్ళీ రోడ్లపైనే వ్యాపారం చేయడం వల్ల విపరీతమైన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటం జరుగుతుందని అలాగే వారికి మార్కెట్ విస్తరణ చేసి ఆయా వ్యాపారాలు చేసేవారికి మార్కెట్ లోపల స్థలాలు కేటాయించాలని ప్లానింగ్ విభాగాలకు పలుమార్లు వినతులు చేసిన కూడా పట్టించుకోకపోవడం జరిగిందని తెలియజేసారు.. అనంతరం వార్డులో పలు అభివృద్ధి పనుల కోసం జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ కి వినతిపత్రం అందజేస్తూ వార్డులో ప్రజలు పడుతున్న ఇబ్బందులు కోసం వివరించడం జరిగింది..దీనిపై జీవీఎంసీ అధికారులు స్పందిస్తూ త్వరలోనే ప్రజాసమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## జీవీఎంసీ కౌన్సిల్ లో గళం వినిపించిన గంకల కవితా అప్పారావు యాదవ్

**48 వ వార్డులో దొంగతనాలు జరగకుండా నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరిన గంకల**

**ఇందిరానగర్ -2 న్యూ శ్రీనివాస్ నగర్,శ్రీనివాస్ నగర్ లో సామాజిక భవనాలు ఏర్పాటు చేయాలని మేయర్ ను అభ్యర్థించిన గంకల**

**శ్రీనివాస్ నగర్ పోలీస్ లైన్ ప్రాంతంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి అందజేసిన గంకల**



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, జూన్ 06**
జీవీఎంసీ కౌన్సిల్ హాల్ శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశాల్లో 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ వార్డు సమస్యలపై గళం వినిపించారు. వార్డులో చాలావరకు మౌలిక వసతులు సమస్యలు లోపం ఉందని వార్డు అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతులు కల్పించాలని కోరారు.48 వార్డులో కొండ ప్రాంతం కావడంతో వీధి దీపాలు లేకపోవడంతో చీకటి ప్రదేశాలు ఎక్కువగా ఉండడంతో చిల్లర దొంగతనాలు,ఆటో బ్యాటరీలు దొంగతనాలు మేడల మీద పడుకునే సమయంలో చిల్లర దొంగతనాలు చేయడం జరుగుతుందని, చీకటి ప్రదేశం ఎక్కువగా నెలకొనడం వలన ఆకతాయిల ఆగడాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని వార్డులో 100 వరకు 70 ఎంఎం వీధి దీపాలు,50 రింగ్ పోల్స్,50 సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందిరానగర్ -2,న్యూ శ్రీనివాస్ నగర్, శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో రెండంతస్తుల సామాజిక భవనం నిర్మాణం చేపట్టి ఆ ప్రాంత ప్రజలకు శుభకార్యాలకు,ఆ ప్రాంతపు సమస్యలు పరిష్కారం చేసేందుకు,గ్రామ ప్రజల సమావేశాలకు, డ్వాక్రా మహిళల సమావేశాలకు, ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టేందుకు వీలు ఉండేలా మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీనివాస్ నగర్ పోలీస్ లైన్ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలంలో వార్డు ప్రజలకు ఉపయోగపడేలా క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి, క్రీడా సామాగ్రి, జిమ్ పరికరాలు ఏర్పాటు చేయాలని, ఈ నిర్మాణం చేయడం ద్వారా వార్డు ప్రజలకు జీవీఎంసీ తరఫున క్రీడా ప్రాంగణం కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు, ఉత్సాహపరిచేలా జీవీఎంసీ తరఫున ప్రాంగణం ఏర్పాటు చేయాలని, ఈ క్రీడా ప్రాంగణం ఏర్పాటుతో తద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ క్రీడా కార్యక్రమాలు చిన్నపాటి క్రీడా పోటీలను నిర్వహించుకునేందుకు వీలుగా ఉపయోగపడుతుందని, వార్డులో జీవీఎంసీ మేయర్ పర్యటన చేసి,మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలని కోరారు. అందులో భాగంగా పైన తెలిపిన సమస్యలపై జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ హరేంద్ర ప్రసాద్ కు వినతి అందజేసి త్వరితగతిన సమస్యలు పరిష్కారం చూపాలని కోరారు.

## మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న పెందుర్తి ఎమ్మెల్యే



**పెందుర్తి, సిటిజన్ టైమ్స్, జూన్ 06:**
పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం అయ్యన్నపాలెం పంచాయితీ దుద్దువాక గ్రామం లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా మొక్కలు నేట్ కార్యక్రమం లో పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో స్థానికి సర్పంచ్ బుధిరెడ్ల శ్రీలక్ష్మి కనకరాజు, భూదేవి చెరువు నీటి సంగం అధ్యక్షులు దొగ్గ చంద్రశేఖర్ నాయుడు, బైలపూడి హరగోపాల్, గ్రామ పెద్దలు దొగ్గ దేముడు, జనసేనా కార్యకర్తలు సాయి, గణేష్, మండల నాయకులు ఇందల రమణ, బలిరెడ్డి అప్పారావు, గండి దుర్గ ప్రసాద్, దేముడు బాబు, కంచిపటి రాంబాబు, అమరపిన్ని నరసింగరావు, పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


## పోర్టు స్టేడియంలో వెయ్యి మందితో యోగాంధ్ర వేడుకలు



**అల్లిపురం, సిటిజన్ టైమ్స్ , జూన్ 06**
జూన్ 21న విశాఖపట్టణం వేదికగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సన్నాహాల్లో భాగంగా ఈ నెల 08వ తేదీన పోర్టు స్టేడియంలో వెయ్యి మందితో యోగాంధ్ర -2025 వేడుకలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ రోజు ఉదయం 6.30 గంటల నుంచి యోగా అసోసియేషన్ సభ్యులు, యూసీడీ సభ్యులు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్లు మొత్తం వెయ్యి మంది కార్యక్రమంలో భాగస్వామ్యమై యోగాసనాలు వేయనున్నారు. ఈ మేరకు జిల్లా అధికారులు చేపట్టాల్సిన చర్యలను తెలుపుతూ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. యోగాసనాలు వేసే స్థలంలో అభ్యసకులకు శిక్షకులు కనిపించేలా వేదిక వేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యమయ్యేలా అధికారులు బాధ్యత తీసుకొని చర్యలు చేపట్టాలన్నారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి యోగాంధ్ర వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు.

## కార్పొరేటర్లకు వార్డు అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలి - కె.కె రాజు

**సీతమ్మ దార, సిటిజన్ టైమ్స్, జూన్ 06**



జీవీఎంసీ పరిధిలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన కార్పొరేటర్లకు ఆ వార్డు పరిధిలో అభివృద్ధి పనులు కోసం నిధులు కేటాయించాలని విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.కె రాజు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అప్రజాస్వామ్యంగా మేయరును దించేసి కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, ఇప్పటికైనా ప్రజలకు న్యాయం చేసే విధంగా ఎమ్మెల్యేలకే కాకుండా ప్రతి వార్డులో ఆయా వార్డు కార్పొరేటర్లు ద్వారా నిధులు కేటాయించి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## సొంతింటి కళ ఇందిరమ్మ ఇండ్లతో సకారం



**సిరిసిల్ల, సిటిజన్ టైమ్స్,జూన్ 06**

నిరుపేదలకు సొంతింటి కళ "ఇందిరమ్మ ఇండ్ల" తో సకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పత్తికుంట పల్లే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి, ఎంపిడిఓ వై శశికళ, మాజీ ఎంపిపి గుడిసే అయిలయ్య తో కలసి ముగ్గు పోశారు. లబ్దిదారులు ఎల్కపెల్లి రేణుక, బోయిని పద్మ, బట్టు రేణుక, జుట్టు రాజమణీ లకు ముగ్గు పోసారు. ఈ కార్యక్రమంలో హౌజీంగ్ ఏఈ శ్రీజ, కార్యదర్శి సాయిసుధ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడ తిరుపతి రెడ్డి, జుట్టు నగేష్, ఎగుర్ల కనుకయ్య, అలువాల పద్మయ్య, బోడ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ పై హత్యాయత్నం



**అయినవిల్లి,సిటిజన్ టైమ్స్, జూన్ 06**

అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండల తహసిల్దార్ సి నాగ లక్ష్మమ్మ పై ఒక వ్యక్తి కత్తితో దాడి చేసి హత్యయత్నానికి పాల్పడ్డాడు. అయినవిల్లి మండలం జోగిరాజు పాలెం కు చెందిన మీసాల సత్యనారాయణ శుక్రవారం మధ్యాహ్నం అయినవిల్లి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి విధి నిర్వహణలో ఉన్న తాసిల్దార్ నాగ లక్ష్మమ్మ పై కత్తితో దాడి కీ పాల్పడగా సిబ్బంది అతన్ని అదుపులోకి తీసుకుని పోలీసులకు సమాచారం అందించారు. నాగ లక్ష్మమ్మ స్వల్ప గాయాలతో బయటపడగా నిందితుడిని అయినవిల్లి ఎస్ఐ శ్రీహరికోటి శాస్త్రి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## ఇల్లంతకుంట ఎస్సైగా సిరిసిల్ల అశోక్ బాధ్యతలు స్వీకారణ



**సిరిసిల్ల, సిటిజన్ టైమ్స్, జూన్ 06**

ఇల్లంతకుంట మండల నూతన ఎస్సై గా సిరిసిల్ల అశోక్ బాధ్యతలు స్వీకరించారు. ఇల్లంతకుంటలో విధులు నిర్వర్తించిన కదిరె శ్రీకాంత్ గౌడ్ కరీంనగర్ ఎల్ఎండి కాలనీ పోలీస్ స్టేషన్ కు బదిలి పై వెళ్లారు.ఈ సందర్బంగా నూతన ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలు సహకరించాలని కోరారు.

## తిరుమలాపూర్‌లో సీఎం రేవంత్ బహిరంగ సభ

**లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది-సీఎం రేవంత్ రెడ్డి**

**గతంలో యాదగిరిగుట్ట పేరును మార్చి యాదాద్రి చేశారు.**

**సిటిజెన్ టైమ్స్ యాదాద్రి జూన్ 6**

సి. ఏం. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వస్తే యాదగిరిగుట్టగా మారుస్తామన్నాం. భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయంలో పనులు చేపట్టాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో..గత పదేళ్లలో ప్రాజెక్టులు ఎందుకు పూర్తికాలేదు-సీఎం నా జన్మదినం రోజు కూడా.. మూసీ ప్రాంత ప్రజల కష్టాలు చూసేందుకు వచ్చామూసీ ప్రక్షాళన చేసి తీరుతామని హామీ ఇచ్చా గుజరాత్‌లో సబర్మతి, యూపీలో యమునా అభివృద్ధి చేశారు. తెలంగాణలో మూసీ అభివృద్ధి చేసుకోవద్దా మూసీ ప్రాంతంలోని ప్రజల కష్టాలు.. బీఆర్ఎస్, బీజేపీకి కనిపించడం లేదా-సీఎం రేవంత్.



## మన జన్మదిన శుభాకాంక్షలు కంటే

# అంబేద్కర్ 55వ జన్మదిన సందేశమే కీలకం

## కొండాల. చెన్నయ్య టి. డి. పి. నాయకుడు, కొత్త గాంధీనగర్, చెన్నూరు.

**సిటిజెన్ టైమ్స్ చెన్నూరు జూన్ 6**

బాబాసాహెబ్ అంబేద్కర్ తన 55 వ జన్మదినం సందర్భంగా ఇచ్చిన సందేశం. ప్రతీ భారతీయుడు తన జన్మదిన సందేశంగా స్వీకరించి ముందుకు నడవాల్సిన అవసరం వున్నది. ఏమిటి ఆ సందేశం అన్నప్పుడు మనిషి అగ్నిపరీక్షలను సైతం తట్టుకుని ముందుకు వెళ్ళగలిగినప్పుడే ఉన్నతిని సాధించుకోగలడనేది. దానికి ఉపమానంగా బాబాసాహెబ్ అంబేద్కర్ గ్రీకు పురాణం నుండి మహాకవి హోమర్ చెప్పిన కీర్తనలోని డిమీటర్ దేవత కథను ఉదహరిస్తారు !. డిమీటర్ అనే దేవత తప్పిపోయిన తన కొడుకును వెతుకుతూ గ్రీకు రాజు ఆస్థానానికి చేరుకుంటుంది ! పాలిచ్చే ఆయాలా వచ్చిన డిమీటర్ ను ఒక దేవత అనే విషయాన్ని రాజు గ్రహించలేడు.రాణి తన కొడుకు పోషణ, పెంపకం చూసుకునే బాధ్యతను ఆయాకు (దేవత) అప్పగిస్తుంది.ఆ దేవత అందరు నిదురిస్తున్న వేళ తలుపులు వేసి ఉయ్యాలలో హాయిగా పడుకున్న చిన్నారిని క్రూరంగా ఎర్రటి నిప్పు కణికలపై పడుకోపెట్టేది. పైకి ఈ చర్య ఎంతో కర్కశంగా కన్పించిన చిన్నారిపై దేవతకు వున్న ప్రేమ కారణంగా దేవతలతో సమానమైన గొప్ప బలశాలిగా తయారు చేయాలనే కోరికతో నిప్పు కణికలపై పడుకోబెట్టేది. నిప్పు సెగలను తట్టుకుని కఠిన పరీక్షలో రాటు తేలుతూ గొప్ప బలం పుంజుకునేవాడు. కొడుకులో ఏదో దివ్యత్వం, ధ్రుడత్వం, గమనించి ఆదుర్త చెందిన రాణి దేవత గదిలోకి జొరబడి దివ్య మానవుడ్నిగా రూపొందిస్తున్న ప్రయోగాన్ని చూసి.అపార్థం చేసుకుని భయంతో వణికిపోయి ఒక్క ఉదుటున నిప్పులను ప్రక్కకు త్రోసి పసివాడ్ని తీసుకెళ్లిపోతుంది.రాణి తన కొడుకునైతే రక్షించాలను కున్నది గానీ కొడుకు గొప్ప బలశాలి, దైవ సమానుడు కాగలిగే భాగ్యాన్ని పోగుట్టుకుంది. బాబాసాహెబ్ అంబేద్కర్



ఈ కథను ఎందుకు చెప్పాడంటే. భారతీయులు అనే. బి. సి.. ఎస్. సి. ఎస్. టి. మైనారిటీ బహుజనులు వాళ్ళు డిమీటర్ దేవత మాదిరిగా ఆలోచన కల్గివుండాలని చెప్పారు. దేవత పసిబాలుడుని నిప్పుకణికలపై పడుకోబెట్టి దైవ సమానుడు చేయాలనే ఆలోచన మాదిరిగానే . బి. సి.. ఎస్. సి. ఎస్. టి. లు అందరి మాదిరిగా సమానంగా చూడాలంటే, విముక్తి సాధించాలంటే బాధలు పడడానికి, త్యాగాలు చేయడానికి, పోరాటడానికి సిద్ధ పడాలి.బంగారు భవిష్యత్ కోసం వర్తమాన అవసరాలను సుఖాలను వదులు కోవాలి.అలా కాకుండా రాణి మాదిరిగా భయపడి దైవ సమానులుగా కాగలిగే అవకాశాన్ని పోగుట్టుకున్నట్లుగా. దళితులు బాధలకు, త్యాగాలకు, పోరాటాలకు భయపడి సుఖ జీవనం కోసం పారిపోతే సమానంగా అయ్యే అవకాశాన్ని విముక్తిని దళితులు కోల్పోతారనేది ఈ సందేశం ద్వారా తెలియ చేసారు.మనవాళ్లు పడుతున్న కష్టాలు వాళ్ళు చేస్తున్న పోరాటం నాకు తెలుసు. స్వేచ్ఛ కోసం వాళ్ళు చేసే పోరాటంలో కన్న ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. ఇదంతా నా దృష్టిలో వుంది కాబట్టే ఇంతకన్నా సందేశం మరొకటి ఇవ్వలేను. బహుజనులంతా ఎదురు తిరగడానికి. ప్రతిఘటించడానికి ?సామూహిక సంకల్ప బలాన్ని పెంచుకోవాలి.ఒక పవిత్ర కర్తవ్యంలా భావించి బహుజన విముక్తి కోసం కలసి కట్టుగా ధృడత్వంతో ముందుకు సాగాలని.1946 లో తన 55 వ జన్మదినం సంధర్బంగా ..జై భీమ్ పత్రిక కు ఇచ్చిన సందేశమిది.నేటికి ఈ సందేశం దళితులకు దిక్సూచిగా ఉండడం గమనార్హం.లేకుంటే రాజ్యాంగం నిర్మాత డా, బి ఆర్ అంబేద్కర్ విగ్రహన్ని,మధ్య ప్రదేశ్ లో గ్వాలియర్ హైకోర్ట్ ప్రాంగణంలో నెలకొల్పడానికి కొంతమంది న్యాయవాదులుఎందుకు అభ్యంతరపరుస్తున్నట్లు. అంబేద్కర్ 55 వ జన్మదిన సందేశాన్ని పోస్ట్ చేస్తున్నాను. స్వాగతించగలరని మనవి. డా!!బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు గన్న సమాజం కోసం బి. సి.ఎస్. సి.. ఎస్. టి. మైనారిటీ బహుజనులు ఐక్యం కండి.జె. ఏ. సి. గా ఏర్పడి 2029 కల్లా పి. ఏం.. సి. ఏం.. రాష్ట్రపతి అన్నీ మంత్రి పదవులు అధికారం మనదే అనీ ఐక్యత తోనే నిరూపించాలి.

## ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు ఎస్పీ ఏ.ఆర్ దామోదర్**

**మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న ఐదుగురికి**

**జైలు శిక్ష మరియు జరిమానా విధించిన గిద్దలూరు కోర్ట్**



**సిటిజన్ టైమ్స్,గిద్దలూరు,జూన్ 6**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. అన్ని పోలీసు స్టేషన్ ల పరిధిలో బ్రీతింగ్ ఎనలైజర్‌తో పరీక్షలు చేసి డ్రంకన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారు డ్రంకన్ డ్రైవింగ్ టెస్ట్ లలో పట్టుబడిన వారిని గిద్దలూరు కోర్ట్ వారి ముందు హాజరు పరచగా, వారికి న్యాయస్థానం వారికి జైలు శిక్ష మరియు జరిమానా విధించారు. గిద్దలూరు టౌన్ పోలీస్ పరిధిలో గిద్దలూరు సీఐ సురేష్ మరియు సిబ్బంది కలసి డ్రంకన్ డ్రైవింగ్ తనిఖీలు చేస్తుండగా పలువురిని పట్టుకోవటం జరిగింది. డ్రంకన్ డ్రైవింగ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఐదుగురిని గిద్దలూరు అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు లో ముందు హాజరు పరచగా, జడ్జి శ్రీ కె. భరత్ చంద్ర ఒక్కరికి మూడు రోజులు మరియు మరొకరికి ఐదు రోజులు జైలు శిక్ష, ఇద్దరికీ 10,000 రూపాయలు జరిమానా మరియు ఒకరికి 10,000 రూపాయలు జరిమానా మరియు ఆరు నెలల వరకు ఎలాంటి వాహనాలు నడపకుండా లైసెన్స్ ను డిస్ క్వాలిఫై చేస్తూ జడ్జి తీర్పు విధించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు




ప్రమాదాలకు గురైతే తీవ్రముగా గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం లాంటివి జరిగి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని, మీ మీద ఆధారపడే కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్స్ రూల్స్ పాటించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని జిల్లా ఎస్పీ అన్నారు.

## జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలు ఆమోదం

**-నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**




**విశాఖపట్నం,సిటిజన్ టైమ్స్, జూన్ 6**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కు నూతనంగా ఎన్నికైన మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశం లోని పలు అంశాలకు సభ్యులు ఆమోదం తెలపడమైనదని మేయర్ తెలిపారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశం నిర్వహించగా ముందుగా పెహల్గాం లో తీవ్రవాదుల కాల్పులలో మృతి చెందిన వారితోపాటు యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుడు మురళి నాయక్ కు కౌన్సిల్ సమావేశంలో సభ్యులు అందరూ సంతాపం తెలిపారని మేయర్ తెలిపారు. ముందుగా జీరో అవర్ ను మేయర్ నిర్వహించి సభ్యుల తెలిపిన సమస్యల పై అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతామన్నారు. తదుపరి సర్వసభ్య సమావేశంలోని 27 అంశాలు తో పాటు టేబుల్ అజెండా లో 6 అంశాలతో కలిపి 33 అంశాలు కౌన్సిల్ లో పొందుపరచగా, అందు సభ్యులు చర్చించి 1, 10, 14 అంశములను, టేబుల్ అజెండాలోని 1, 6 అంశములను మొత్తంగా 5 అంశాలను వాయిదా వేయడం జరిగిందని మిగిలిన అంశాలను ఆమోదించడమైనదని మేయర్ తెలిపారు. అజెండాల లో అన్ని అంశాలపై చర్చించిన అనంతరం జీరో అవర్ ను మరలా నిర్వహించి కౌన్సిల్ సభ్యుల సమస్యలను తెలుసుకుని అధికారులతో చర్చించి సమస్యలకు పరిష్కార మార్గం చూపుతామన్నారు.



## ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన ..కలెక్టర్




**సిటిజన్ టైమ్స్ ఒంగోలు జూన్ 6**

ప్రకాశం జిల్లా ఒంగోలులోని ప్రభుత్వ వైద్యశాలను కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి ఎలా నమోదు అవుతుంది, హాస్పిటల్ కి వచ్చే పేషెంట్స్ రికార్డును సరిగ నమోదు చేస్తున్నాడు లేదా అనే విషయాన్ని పేషెంట్లను తెలుసుకున్నారు. అనంతరం కొత్తగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఐసీయూ విభాగాన్ని పరిశీలించారు. తర్వాత హాస్పటల్లో డ్యూటీలో ఉన్న డాక్టర్లు నర్సులు కరెక్టుగా సమయానికి డ్యూటీకి వస్తున్నారు లేదా అనేది అక్కడున్న డాక్టర్లు అడిగి సూపర్నెంట్ ని అడిగి తెలుసుకున్నారు. ఆమెతోపాటు డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచర్ల రాజు**



**సిరిసిల్ల, సిటిజన్ టైమ్స్, జూన్ 06**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలనిబీజేపీ ఓబీసీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచర్ల రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పల్లె దవాఖాన ఆవరణలో బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ తో కలసి మొక్కలు నాటారు. అనంతరం అయన మాట్లాడుతూఎన్నో చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం 11సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా సంకల్పంతో సాకరం పేరిట చేపట్టాల్సినకార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ నెల 15వరకు మొక్కలు నాటే కార్యక్రమం, 21అంతర్జాతీయ యోగ దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, ముత్తవ్వ, హరీష్, శ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ స్వామి, యాదగిరి, శ్రీనివాస్, అనిల్ చంద్రం, కమలాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్డి హెల్దీ హ్యాపీ స్వర్ణాంధ్ర విజయవంతంగా నిర్వహించాలి

## యోగ గ్రౌండ్ ఈవెంట్ లో పటిష్టమైన ఏర్పాట్లు చెయ్యాలి

## అధికారులును ఆదేశించిన ఆర్డీఓ అఖిల



**రామచంద్రపురం నియోజకవర్గం సిటిజన్ టైమ్స్ న్యూస్ జూన్ 06**

వికసిత్ భారత్ స్ఫూర్తితో వెల్ది హెల్దీ హ్యాపీ స్వర్ణాంధ్ర సహకా రానికి పునాది పడేలా యోగ ఆంధ్ర కార్యక్ర మాలను విజయ వంతంగా నిర్వహిం చాలని ఆర్డిఓ దేవరకొండ అఖిల అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఈనెల తొమ్మిదో తేదీ సోమవారం నిర్వ హించనున్న యోగ గ్రాండ్ ఈవెంట్ కు సంబం ధించి ముందస్తు ఏర్పా ట్లను అధికారులతో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లను చేయాలన్నారు. విధులు బాధ్యతలు అప్పగించిన అధికారులు సంపూర్ణ మైన ఏర్పాట్లతో కార్యక్ర మాన్ని సఫలీకృతం చేయాలన్నారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగా గురువులు యోగాభ్యాసనాలు చేస్తార న్నారు. ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగాను ఆచరిస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని సూచించారు. రాష్ట్రప్రభుత్వం యోగా యొక్క ఔన్నత్యాన్ని ప్రజలకు చాటి చెబుతూ ఆచరణలోకి తీసుకొని వచ్చేందుకు యోగా మాసోత్సవాలను నిర్వ హిస్తోందన్నారు. ఆరోగ్యానికి యోగ దివ్య ఔషధమన్నారు. యోగ భారతీయ వారసత్వ సంపదని మెరుగైన జీవనానికి మానసిక శారీరక ప్రశాంత తకు ఉపకరి స్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో యోగా ను ప్రతి ఒక్కరు దిన చర్యలో భాగంగా ఆచరిస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆమె ఆకాంక్షించారు ప్రపంచానికి భారత్ అందించిన గొప్పవరం యోగా అని సమకాలీన జీవన ఆరోగ్య సమస్యల కు సమగ్ర పరిష్కార మార్గం చూపుతుంద న్నారు ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పును తీసుకొని వచ్చే యోగాను తప్పని సరిగా ఆచరిస్తూ మెరుగైన జీవనాన్ని గడ పాలన్నారు. ఈ కార్యక్ర మంలో భీమేశ్వర స్వామి ఆలయ దేవాదాయ ధర్మా దాయ శాఖ కార్య నిర్వహణ అధికారి భవాని, ఇన్చార్జి తాహ సిల్దార్ బి మృత్యుం జయరావు, ఉపవిద్యాశాఖ అధికారి వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు డీఎస్సీ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన...జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**సిటిజన్ టైమ్స్ ఒంగోలు జూన్ 6**

ప్రకాశం జిల్లాలో మెగా డిఎస్సీ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఒంగోలులో మెగా డిఎస్సీ పరీక్ష జరుగుతున్న బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ పరీక్ష కేంద్రాన్నిఆమె పరిశీలించారు. కేంద్రంలో పరీక్ష జరగుతున్న తీరుతెన్నులను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలో మెగా డిఎస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 8కేంద్రాల్లో మెగా డిఎస్సీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా పరీక్ష జరుగుతుందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక డిపార్ట్ మెంటల్ అధికారిని నియమించడం జరిగిందన్నారు.

## పోలీసు వెల్ఫేర్ పెట్రోల్ బంక్ ను సందర్శించిన పోలీసు కమీషనర్




**గాజువాక, సిటిజన్ టైమ్స్, జూన్ 06:**

నగరంలో పెదగంట్యాడ వద్ద గల పోలీసు వెల్ఫేర్ పెట్రోల్ బంక్ ను, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి సహకారంతో నగర పోలీసు శాఖ నిర్వహిస్తున్న విషయం విధితమే, సదరు పెట్రోల్ బంకును ఈ రోజు సిపి సందర్శించి, బంకు నిర్వహిస్తున్న తీరును మరోమారు స్వయముగా పరిశీలించి , సీసీటీవీ కెమెరాలు నిర్వహిస్తున్న తీరు, వాటి స్టోరేజీ భద్రపరుస్తున్న విధానం పరిశీలించారు.

# నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం -మంత్రి సుభాష్

**రామచంద్రపురం నియోజకవర్గం సిటిజన్ టైమ్స్ జూన్ 06**

ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను సృష్టించే ఆశయంతో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఈ నెల 9న ఉదయం 9:30 గంటలకు రామచంద్రపురంలోని బైపాస్ రోడ్ లోని విజయ్ ఫంక్షన్ హాల్ లో కోనసీమ స్టార్టప్ సమ్మిట్ - 2025 పేరిట పెద్ద ఎత్తున సీడాప్ (సీదాప్,) ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ (ఎమ్ ఎస్ ఎమ్ ఈ), ఫుడ్ ప్రాసెసింగ్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పారిశ్రామిక వైభవమే లక్ష్యంగా, కీలక శాఖల భాగస్వామ్యంతో, నైపుణ్యాభివృద్ధికి శిక్షణా తరగతులు, నిపుణులచే సందేహాల నివృత్తి అనంతమైన అవకాశాల కల్పన ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పరిశ్రమల స్థాపించాలనుకునే యువతీ యువకులకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ, పెట్టుబడికి అవసరమైన బ్యాంకింగ్ వ్యవస్థను సమన్వయం చేస్తూ, ఆయా యూనిట్ల స్థాపనకు అవసరమయ్యే అన్ని రకాల అనుమతులు కల్పిస్తామన్నారు. పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులు లభ్యతను సులభతరం చేస్తూ ఉత్పత్తి చేసిన వాటికి మార్కెటింగ్ సౌకర్యాలు కూడా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు, ఎంపీ హరీష్, సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, ఎమ్ ఎస్ ఎమ్ ఈ చైర్మన్ శివ శంకర్, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అన్ని విభాగాల అధికారులు, బ్యాంకింగ్ అధికారులు, యువ పారిశ్రామికవేత్తలు పాల్గొంటారన్నారు. రాష్ట్రంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంపొందించేందుకు అంకుటితో దీక్షతో ప్రపంచవ్యాప్త పర్యటనలు చేస్తూ లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చేందుకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో 2047 నాటికి ఆంధ్ర ప్రదేశ్ ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత యువకులు సద్వినియోగం చేసుకొని కోనసీమ జిల్లాను కొలువుల సీమగా తీర్చి దిద్దే ఈ మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మంత్రి సుభాష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.



## కడప రిమ్స్ మార్చురీలో వై.ఎస్.ఆర్.సి.పి. మద్దతుదారుని మృతదేహం

### పరిశీలించిన మాజీ డిప్యూటీ సీఎం ఎస్. బి.అంజాద్ భాష...





**సిటిజన్ టైమ్స్ కడప జూన్ 6**

గత ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చాడని టిడిపి నాయకుల ఒత్తిడితో అక్రమ కేసు నమోదు చేసిన పోలీసులు. లక్ష్మీనారాయణ రెడ్డి పైన గంజాయి కేసు నమోదు చేసి పోలీసులు మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న నారాయణరెడ్డి. మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ దృష్టికి తీసుకెళ్తానన్న మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున కుటుంబానికి అండగా ఉంటామని హామీ. బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి.

## బక్రీద్ పండుగ ప్రార్థన జరుగు ప్రదేశాన్ని పరిశీలించిన టి. డి. పి. పోలీట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు




**సిటిజెన్ టైమ్స్ కడప జూన్ 6.**

రేపు జరగబోయే బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని, కడప నగరంలో ఏర్పాటు చేసిన ఈదు గాలా ప్రార్థనా వేదికలను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ఉపాధ్యక్షుడు లయన్ మన్సూర్, 19వ డివిజన్ ఇంచార్జ్ రంజిత్ పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాసుల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ముస్లిం భక్తి శ్రద్దలతో ప్రార్థనలు చేసుకోవాలని,, ప్రతి ఒక్కరికి బక్రీద్ శు భాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

## గౌరవ సుప్రీంకోర్టులో తెనాలిలో జరిగిన పోలీస్ దాష్టీకం పై వేసిన రిట్ పిటిషన్ ఫైల్

**సిటిజెన్ టైమ్స్ తెనాలి జూన్ 6**

నాదెండ్ల. మనోహర్ గౌరవ తెనాలి శాసనసభ్యులు మరియు పౌరసరపర శాఖ మంత్రి మొదటి ముద్దాయిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి గారు రెండవ ముద్దాయిగా అక్కడ రమేష్ మరియు రాముల నాయక్ ఇద్దరు ఇన్స్పెక్టర్లు మూడవ నాలుగవ ముద్దాయిలుగా చివరిగా చిరంజీవి అనే పోలీస్ కానిస్టేబుల్ ఐదవ ముద్దాయిగా గౌరవ సర్వోన్నత న్యాయస్థానం రిట్ ను ఆమోదిస్తూ రిజిస్టర్ నెంబర్ కేటాయించినది అని తెలియజేస్తూ! రాష్ట్రంలో దళితులు మరియు బహుజనులపై అరాచకం కరాల నృత్యం చేస్తున్న విషయం ఎవరైనా అంగీకరించవలసింది. ఇటీవల ప్రెస్ మీట్ లో గౌరవ హోం మంత్రి డిజిపి తో కలిసి నిర్భయంగా పోలీసులు అలాగే కొడతారు అని చెప్పిన వీడియో కూడా తదుపరి కోర్టు వారికే అందించడం జరుగుతుంది.



SUPREME COURT OF INDIA

| Serial Number | Diary Number | Case Number | Petitioner Name | Respondent Name |
|---|---|---|---|---|
| 1 | 31607/2025 | W.P.(Crl.) No. | DASARI CHENNAKESAVULU | NADENDLA MANOHAR |

DIARY NO. - 31607/2025

DASARI CHENNAKESAVULU VS. NADENDLA MANOHAR

| Case Details | |
|---|---|
| Diary Number | 31607/2025 Filed on 05-06-2025 12:53 PM |
| Case Number | W.P.(Crl.) No. |
| CNR Number | SCIN010316072025 |
| Present/Last Listed On | |
| Status/Stage | |
| Category | |
| Petitioner(s) | 1 DASARI CHENNAKESAVULU |



## టీడీపి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పరిపాలనలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది



**సిటిజెన్ టైమ్స్ కడప జూన్ 6**

కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి. శ్రీనివాసులు రెడ్డి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కు తూట్లు పొడిచి మూడుసార్లు భూమిపూజ చేశారు. చంద్రబాబు నాయుడు మళ్ళీ ఇప్పుడు స్టీల్ ప్లాంట్, సోలార్ ద్వారా విద్యుత్, నేషనల్ హైవే రోడ్లు, ప్రాజెక్టులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు. అయితే గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దగా చేసింది. 10 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. గతంలో పనిచేసిన ఐఏఎస్ ఆఫీసర్లు కూడా జైలు పాలయ్యారు. మళ్ళీ ఇప్పుడు కావాలనే పార్టీ ఉనికి కోసం మునిగిన పోయిన పార్టీని లేపేందుకు మోసపూరిత ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మరు. కూటమి ప్రభుత్వాన్ని కించపరుస్తూ కుట్ర పూరితంగా దగా చేస్తే వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాదు అని ఏద్దేవ చేశారు.

## ఉమ్మడి కడప జిల్లా జే శాప్ జట్టు విజయం సాధించడం గర్వకారణం

**సిటిజెన్ టైమ్స్ రాజంపేట జూన్ 6**

గుంటూరులో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ పోటీలలో ఉమ్మడి కడప జిల్లా జట్టు విజేతగా నిలవడం గర్వకారణమని రాజంపేట అన్నమయ్య ప్రెస్ క్లబ్ (రిజిస్టర్డ్)అధ్యక్షుడు కొండూరు రఘురామరాజు అన్నారు. కడప జే శాప్ జట్టు లోని కెప్టెన్ రామసుబ్బారెడ్డి, జట్టు ఆటగాడు ఓబులేసులను రాజంపేట అన్నమయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రఘురామరాజు ఆధ్వర్యంలో స్థానిక జర్నలిస్టులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులు గుండ్రాతి విజయకుమార్, మలిశెట్టి సుబ్బనరసింహులు, తేజం వరప్రసాద్, గాడి అశోక్ రెడ్డి, తుపాకుల సురేష్ బాబు, కర్ణాటం అనిల్ కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను పుస్తక పఠనం మేధోసంపన్నులను చేస్తుంది



**రామచంద్రపురం మండలం సిటిజన్ టైమ్స్ న్యూస్ జూన్ 06**

పాఠశాల విద్యార్థులు పుస్తక పఠనం చేయుట ద్వారా మేదోసంపన్నులు అవుతారని విశ్రాంత ఇంగ్లీష్ లెక్చరర్ బి శివరాం అన్నారు. తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని ద్రాక్షారామ శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు ముగింపు సందర్భంగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ద్రాక్షారామ శాఖ గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు నిర్వహించిన వేసవి శిక్షణా తరగతుల్లో పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రములు, బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సాయిరాజ్, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు. ద్రాక్షారామ శాఖ గ్రంథాలయాధికారి ఎం.వి.సూరిబాబు, ముగింపు సభలో వందన సమర్పణ చేశారు.

# పేద ప్రజల కోసం చంద్రా రాజేశ్వరరావు జీవించారు



**యర్రగొండపాలెం, సిటిజన్ టైమ్స్ జూన్ 06**

పేదల భూముల స్వంతం కోసం, సాగుభూముల హక్కుల కోసం నిరంతరం పోరాడిన చంద్రారాజేశ్వరరావు ప్రజల కోసం జీవించాడని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేవేండ్ల శ్రీనివాస్ అన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమ నేత చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతి వేడుకలు స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యునిస్టు పార్టీ కి 9 సార్లు జాతీయ కార్యదర్శి గా పని చేశారన్నారు. పది లక్షల ఎకరాలుపేద రైతులకు భూములు పంచటానికి పోరాటాలు చేశారన్నారు. పేద ప్రజల సమస్యల కోసం అనేక పోరాటాలుచేసి ప్రజల కోసం ఎర్రజెండా పట్టి చివరిశ్వాస వరకు పోరాడారని,ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సభలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సహాయ కార్యదర్శులు నక్కా తిరుపతయ్య, వై వెంకట శివయ్య, ఏఐటీయూసీ నాయకులు యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో ప్రతిభ విద్యార్థినిని ఘనంగా సన్మానించిన పొదిలి సీఐ వెంకటేశ్వర్లు





**పొదిలి, సిటిజన్ టైమ్స్ జూన్ 06**

పొదిలిలో శుక్రవారం నాడు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ప్రతిభ అవార్డు గ్రహీత విద్యార్థినినీ ఘనంగా సన్మానించారు పొదిలి షేక్ రబ్బాని ముస్కాన్ అనే విద్యార్థిని స్థానిక వివేకానంద జూనియర్ కళాశాలలో చదివి, ఇటీవల వచ్చిన 12వ తరగతి పరీక్ష ఫలితాల్లో 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి ప్రతిభా అవార్డును ఎంపికయింది ఈ విషయం తెలుసుకున్న పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆ విద్యార్థిని రబ్బాని ముస్కాన్ ను తన కార్యాలయానికి పిలిపించి ప్రత్యేకంగా సన్మానించారు అలాగే ఆ విద్యార్థినినీ స్వీటు తినిపించి ప్రత్యేకంగా అభినందించారు అలాగే ప్రస్తుతం రబ్బాని ముస్కాన్ కంప్యూటర్ కోర్స్ నేర్చుకుంటున్నా ఇనిస్ట్యూట్ డైరెక్టర్ జక్కం రేణుక రెడ్డి కూడా విద్యార్థినిని ప్రత్యేకంగా సన్మానించడంతోపాటు అభినందనలు తెలియజేశారు ఈనెల 9వ తేదీన జిల్లా కేంద్రమైన ఒంగోలులో జిల్లా కలెక్టర్ తమీం అన్సా రియా చేతుల మీదుగా రబ్బాని ముస్కాన్ ప్రతిభ అవార్డు అందుకోనున్నది.

# పొదిలిలో బక్రీద్ కోసం ముస్తాబైన ఈద్గా

**మునిసిపల్ కమిషనర్‌కు ముస్లిం నాయకుల కృతజ్ఞతలు**

**పొదిలి, సిటిజన్ టైమ్స్ జూన్ 06**

ఈనెల ఏడవ తేదీ శనివారం నాడు జరగనున్న బక్రీద్ పండగ కోసం పట్టణంలోని ఈద్గా ప్రాంతాన్ని ముస్తాబు చేశారు ప్రతి ఏటా రంజాన్ తోపాటు బక్రీద్ పండుగ రోజు ముస్లింలు ఈద్గా వద్దకు చేరి సామూహిక ప్రార్ధనలు జరుపుతారు ఈ సందర్భంగా పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈద్గా ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచారు దీంతో ముస్లిం నాయకులు కమిషనర్ నారాయణరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావులతోపాటు నగర పంచాయతీ సిబ్బందికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే తన సొంత నిధులు వెచ్చిం చి, ఈద్గా ప్రాంతానికి రంగులు వేయించిన ముళ్ళ బాజీ కరిముల్లాను ముస్లింలు ప్రత్యేకంగా అభినందించారు.



# బాణాల రామయ్య సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగాఎన్నిక

**యర్రగొండపాలెం, సిటిజన్ టైమ్స్ జూన్ 06**

నూతన సీపీఐ నియోజకవర్గ నూతన కార్యదర్శిగా బాణాల రామయ్య ఎన్నికయ్యారు.సిపిఐ 4వ మహాసభలో ఆయనను పార్టీ కార్యవర్గం ఎన్నుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్నతనకు, పార్టీ జిల్లా కార్యవర్గం తగిన బాధ్యతను అప్పగించిదనిబాణాల రామయ్య సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగాఎన్నిక యర్రగొండపాలెం నియోజకవర్గ సీపీఐ 4వ మహాసభ జరిగింది. నూతన సీపీఐ నియోజకవర్గ నూతన కార్యదర్శిగా బాణాల రామయ్య ఎన్నికయ్యారు.సిపిఐ 4వ మహాసభలో ఆయనను పార్టీ కార్యవర్గం ఎన్నుకుంది. యర్రగొండపాలెం నియోజకవర్గ కార్యవర్గ సభ్యులుగా దేవుండ్ల శ్రీనివాసులు, కెవి కృష్ణ గౌడ్, టిసిహెచ్ చెన్నయ్య, డి. మల్లికార్జున, పి. తిరుమలయ్య, జి. గురునాథం, ఎం. తిరుపతయ్య, ఎం. సాంబశివరావు, కె. అచ్చయ్య, ఎం. విశ్వరూపాచారి, ఆహ్వానితుగా గుంటూరు శ్రీను ఎన్నికయ్యారు.



**పలు తీర్మానాలు ఆమోదం**

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2వేల కోట్లు సర్దుబాటు చేసి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. టీ5 కాలువను యర్రగొండపాలెం మండలం వీరాయిపాలెం నుండి పుల్లలచెరువు చిన్న ఖండలేరు వరకు పొడిగించాలి. మార్కాపురం కేంద్రంగా జిల్లాను ప్రకటించాలి. యర్రగొండపాలెం ప్రాంతంలో విస్తారంగా పండ్లతోటలు ఉన్నందున యర్రగొండపాలెంలో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి. త్రిపురాంతకం చెరువును రిజర్వాయర్గా మార్చి సాగర్ జలాల నింపి పశ్చిమ ప్రాంత గ్రామాల దాహార్తిని తీర్చాలి. ముటుకుల సమ్మర్ స్టోరేజ్ని ప్రక్షాళన చేసి పుల్లలచెరువు మండలంలోని 44 గ్రామాల దాహార్తిని తీర్చాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది, తన బాధ్యతను సిద్ధాంతం ప్రకారం ప్రజా సమస్యల కోసం పనిచేస్తానాని అన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గ కార్యవర్గ సభ్యులుగా దేవుండ్ల శ్రీనివాసులు, కెవి కృష్ణ గౌడ్, టిసిహెచ్ చెన్నయ్య, డి. మల్లికార్జున, పి. తిరుమలయ్య, జి. గురునాథం, ఎం. తిరుపతయ్య, ఎం. సాంబశివరావు, కె. అచ్చయ్య, ఎం. విశ్వరూపాచారి, ఆహ్వానితుగా గుంటూరు శ్రీను ఎన్నికయ్యారు.

# గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు

**ప్రతిభకన బర్చిన అన్నా తమ్ముళ్ల -విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసాపత్రాలు**

**వేసవి విజ్ఞాన తరగతుల పట్ల తల్లిదండ్రుల ప్రశంశల**

**గ్రంథ పాలకురాలు పనితీరును ప్రసన్నకుమారి ని అభినందించిన తల్లుదండ్రులు**



**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ జూన్ 06**

గిద్దలూరు లోని శాఖ గ్రంథాలయం లో జరుగుతున్నా వేసవి విజ్ఞాన తరగతుల ముగింపు కార్యక్రమం శుక్రవారం నాడు గ్రంథ పాలకురాలు యన్.. ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈసందర్బంగా ఏర్పాటైన సమావేశంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు విశ్రాంత ఉపాధ్యాయులు బీరం రామిరెడ్డి అధ్యక్షత వహించారు, ముఖ్య అతిథిగా గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారి కావడి వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులకు ప్రశంసాపత్రాలను పంపిణీ చేశారు. వివిధ పోటీల్లో ఇరువురు అన్నదమ్ములు ఎస్. స్వరూప్ అభిషేక్ ప్రతిభ కనపరిచి ఉత్తమ విద్యార్థులుగా ఎన్నికయ్యారు వ్యాసరచనలో స్వరూప్ చిత్రలేఖనలో సుల్తానా చందరంగంలో లలిత్ క్యారమ్స్ లో స్వాతి మొదటి స్థానం పొందారు. నాట్యంలో. లోహిత. వర్షిత. యశస్విని.లు చేసిన ప్రదర్శనను మెచ్చి పుర ప్రముఖులు గంజి వీరయ్య నగదు బహుమతిని ప్రధానం చేశారు. కోలాటంలో తన్మై.సుల్తానా. సిరి. ప్రణతిల. ప్రదర్శన మెచ్చి శివాపురం ఆంజనేయులు నగదుతో వారిని సత్కరించారుజవిద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వారి తనయులు చేస్తున్న ప్రదర్శనను తిలకించి సంభ్రమాశ్చర్యం లో మునిగిపోయారు.ఈ సందర్భంగా పలువురువక్తలు మాట్లాడుతూ ఈ ఏడాది వేసవి విజ్ఞాన తరగతుల నిర్వహణ భేషుగ్గా ఉన్నాయని , గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ గౌరవ సలహాదారులు రవీంద్రారెడ్డి జనవిజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులు స్వరూప రెడ్డి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు వెంకట రామిరెడ్డి ఉపాధ్యాయులు శివ ప్రసాద్ ,ఫరూఖ్ .నరేంద్ర రెడ్డి.మధు సూదన్. నిత్య సాయి

# ముస్లింలు బక్రీదు పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**గోవధ చేయటం సహకరించటం చట్టరీత్యా నేరం.**

**మండల ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన**

**గిద్దలూరు రూరల్ సిఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై నాగరాజు.**

**కొమరోలు, సిటిజన్ టైమ్స్ జూన్ 06**

బక్రీద్ పర్వదినాన్ని ముస్లిములు శాంతియుతంగా జరుపుకోవాలని గిద్దలూరు రూరల్ సిఐ జే రామకోటయ్య, కొమరోలు ఎస్సై జే నాగరాజు తెలిపారు. ఈనెల ఏడవ తేదీ శనివారం ముస్లింలు బక్రీదు జరుపుకోనున్నారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని, సిఐ రామకోటయ్య ,ఎస్సై నాగరాజు ముస్లింలకు ముందస్తుగా బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ పండుగ ను, ప్రార్థనలను ప్రశాంత వాతావరణంలో, శాంతియుతంగా జరుపుకోవాలని, ఎలాంటి గొడవలు ,ఘర్షణలకు అవకాశం లేకుండా అల్లా చూపిన మార్గాలను పాటిస్తూ శాంతి సహనం కలిగి పండుకొని చూసిన జరుపుకోవాలని వారు కోరారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ముస్లిం సోదరులు మండల ప్రజలు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. పండుగ సందర్భంగా గోవధ చేయకూడదని గోవధ కు పాల్పడిన వారితో పాటు వారికి సహకరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. కావున మండలంలోని ముస్లింలకు పోలీస్ శాఖ తరపున బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ బక్రీద్ పండుగను శాంతికుమార్గంలో ప్రశాంతంగా జరుపుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.




మండలంలోని అన్ని ఈద్గాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు తాను ,గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య ప్రత్యేకంగా అన్ని గ్రామాలలో పర్యటించి పర్యవేక్షిస్తామని ఎస్సై నాగరాజు తెలిపారు. పండుగ సందర్భంగా ఘర్షణలు జరిగే అవకాశాలు ఉన్న గ్రామాల సమాచారాన్ని ముందస్తుగా తమకు తెలియజేసి శాంతి భద్రత పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలి

**మండల వ్యవసాయ నోడల్ అధికారి మానస**



**పొదిలి, సిటిజన్ టైమ్స్ జూన్ 06**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలని కె, వి, కె, డే మండల నోడల్ అధికారి టి మానస చెప్పారు మండలంలోని ఈగల పాడు, పాములపాడు, గొల్లపల్లి గ్రామాల్లో శుక్రవారం నాడు వికసిత్ కృషి సంకల్పం అభియాన్ లో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మానస మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయపరంగా రైతులకు చేయూత అందించేందుకు వివిధ రకాల పథకాలను అమలు చేస్తుందన్నారు ఆయా పథకాలను అర్హులైన రైతులు వినియోగించుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని మానస సూచించారు భూసార పరీక్షలను ఖరీఫ్ సాగుకు ముందే చేయించుకొని ఖరీఫ్ సీజన్ కు సంసిద్ధం కావాలని ఆమె కోరారు డి పి ఆర్ ప్రధాన శాస్త్రవేత్త యు రాజ్ కుమార్ మాట్లాడుతూ మిత్రమా వ్యవసాయంలో భాగంగా కోళ్ల పెంపకం చేయడం ద్వారా రైతులు ఆర్థికంగా లాభపడాలని సూచించారు ఉద్యానవన అధికారినే బీ ధనలక్ష్మి మాట్లాడుతూ ఉద్యానవన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను వివరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి షేక్ జైనులబ్దిన్ తోపాటు వ్యవసాయ శాఖ సిబ్బంది, పలువురు వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ డయాగ్నోస్టిక్స్ సెంటర్‌ను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్





**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ జూన్ 06**

గిద్దలూరు పట్టణం, గాంధీ బొమ్మ సెంటర్ లో చీమల సుబ్బారెడ్డి, డీ. పవన్ కుమార్ , ఎస్. బాలకృష్ణ లు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ ను గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి శుక్రవారం నాడు పూజాది కార్యక్రమంనిర్వహించి ,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధునిక పరికరాలతో ప్రారంభించిన డయాగ్నోస్టిక్స్ సెంటర్ ను పరిశీలించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శానేశావలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, స్థానిక కౌన్సిలర్ లొక్కు రమేష్, పట్టణ నాయకులు ఎలిశెట్టి వెంకటప్ప, కోఆప్షన్ సభ్యులు దమ్మాల జనార్ధన్, వేములపాటి చంటి, జిల్లెల్ల సంపత్ కుమార్ రెడ్డి, పుల్లారెడ్డి, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజ స్థంభ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ జూన్ 06**

గిద్దలూరు మండలం, తిమ్మాపురం గ్రామంలో శ్రీ శ్రీ పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణము విగ్రహ , శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య, వీరాంజనేయ, నాగదేవత, నవగ్రహ, నందీశ్వర శిఖర కలశ ధ్వజ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు అశోకరెడ్డి కి పూర్ణకుంభం భాజభజంత్రీల తో మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అశోకరెడ్డి. ఆలయ లో పూజారి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదా లు స్వీకరించారు వేదపండితులు వేద ఆశీర్వచనములు అందజేసి శేషవస్త్రాన్ని బహుకరించారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య, కంభం జడ్పిటిసి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, అంబవరం శ్రీనివాసరెడ్డి, నిమ్మకాయల శేఖర్, తిమ్మాపురం స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గోన్నారు.







త్రిష కృష్ణన్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో అందంగా కనిపిస్తో

# వాళ్లు బ్రెయిన్ వాష్ చేయడం వల్లే మళ్లీ ఇండస్ట్రీకి వచ్చా



చైల్డ్ ఆర్టిస్ట్ నిత్యా శెట్టి అందరికీ పరిచయస్తురాలే. కోడి రామకృష్ణ తెరకెక్కించిన దేవుళ్లు సినిమాలో బాల నటిగా నటించి ఎంతో మంచి ప్రశంసలు అందుకున్న నిత్యా ఆ తర్వాత లిటిల్ హార్ట్స్, దాగుడు మూతలు దండాకోర్ తో పాటూ పలు సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హీరోయిన్ గా మారి నువ్వు తోపురా, ఓ పిట్టకథ లాంటి సినిమాలు చేసింది.తెలుగులో పాటూ కోలీవుడ్ లో కూడా నిత్యా సినిమాలు చేసింది. అక్కడ కూడా బాలనటిగా కొన్ని సినిమాలు చేసింది. చిన్నప్పుడు బాలనటిగా పలు సినిమాలు చేసిన నిత్యా ఆ తర్వాత చదువుల కోసం తన యాక్టింగ్ కెరీర్ కు ఫుల్ స్టాప్ పెట్టింది. బాగా చదివి జాబ్ కూడా చేసిందట. ఈ విషయాన్ని స్వయంగా నిత్యా శెట్టి రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది.తాను చిన్నగా ఉన్నప్పుడు మొదట్లో డాక్టర్ అవాలనుకుందట నిత్యా. కానీ తన చుట్టాల్లో ఒక డాక్టర్ ఉన్నారట. అతను డాక్టర్ అంటే లైఫ్ లాంగ్ చదువుతూనే ఉండాలని చెప్పడంతో దాన్ని వదిలేసి బిటెక్ లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ చేశానని చెప్పింది. చదువయ్యాక కూడా తనకు యాక్టర్ అవాలనే ఆసక్తి కానీ, ఆలోచన కానీ లేదని నిత్యా శెట్టి తెలిపింది.అందుకే స్టడీస్ అయిపోయాక ఇన్ఫోసిస్ లో జాబ్ వస్తే మైసూర్ వెళ్లి జాబ్ లో జాయిన్ అయ్యానని, జాబ్ చేస్తూనే ఇస్రో ఎగ్జామ్ కూడా రాసి పాసయ్యానని, ఇస్రోలో ఆఫర్ వస్తే వద్దనుకుని ఇన్ఫోసిస్‌లోనే ఉండిపోయానని, ఇన్ఫోసిస్ లో ఎంప్లాయ్ అవార్డ్స్ కూడా అందుకున్నానని, అక్కడ ఆఫీస్ లో ని కొలీగ్స్ నువ్వు ఒకప్పుడు ఆర్టిస్టువి కదా సినిమాలు చేసుకోవచ్చు కదా అని బ్రెయిన్ వాష్ చేయడంతో జాబ్ కు రిజైన్ చేసి ఇండస్ట్రీకి వచ్చానని చెప్పుకొచ్చింది నిత్యా.



చాందిని తమిళరసన్ కొత్త ఫోటోలలో అందంగా కనిపిస్తోంది

# రిటైర్మెంట్ ప్రకటించినపియుష్ చావ్లా




భారత క్రికెట్‌కు అత్యద్భుతమైన సేవలు అందించిన లెగ్ స్పిన్నర్ పీయూష్ చావ్లా తన అంతర్జాతీయ, దేశీయ, లీగ్ క్రికెట్ కెరీర్‌కు ముగింపు పలికారు. 36 ఏళ్ల ఈ అనుభవజ్ఞుడైన బౌలర్ సోషల్ మీడియా వేదికగా తన రిటైర్మెంట్‌ను అధికారికంగా ప్రకటించారు. 2007 టీ20 వరల్డ్‌కప్, 2011 వన్డే వరల్డ్‌కప్‌లలో విజేతగా నిలిచిన భారత జట్లలో చావ్లా సభ్యుడిగా ఉన్నాడు. 2006లో ఇంగ్లండ్‌తో తన అంతర్జాతీయ ప్రయాణం ప్రారంభించిన చావ్లా, 2012లో చివరిసారిగా భారత జెర్సీ ధరించారు. ఇండియా తరఫున 3 టెస్టులు, 25 వన్డేలు, 7 టీ20లు ఆడిన ఆయన, తన గూగ్లీ, లూపింగ్ లెగ్‌బ్రేక్‌లతో బ్యాట్స్‌మెన్‌ను బెంబేలెత్తించాడు. చావ్లా తన ఐపీఎల్ కెరీర్‌లోనూ ఘనంగా రాణించాడు. పంజాబ్ కింగ్స్, కొలకతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ వంటి ఫ్రాంఛైజీల తరఫున ఐపీఎల్‌లో ఆడి 192 వికెట్లు తీశాడు. 2014లో కోల్‌కతా తరఫున టైటిల్ గెలిచిన జట్టులో కీలక సభ్యుడిగా నిలిచాడు. అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్లలో ఒకరిగా చావ్లా పేరు నిలిచింది. ఆటకు వీడ్కోలు చెప్పిన సందర్భంగా ఆయన తన కుటుంబానికి, అభిమానులకు, సహచర ఆటగాళ్లకు, కోచ్‌లు, బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపాడు. ఈయన క్రికెట్‌పై ఉత్సాహం, నిరంతరంగా మెరుగయ్యే తపన ఎన్నో యువ క్రికెటర్లకు ప్రేరణగా నిలుస్తుందని అభిమానులు సోషల్ మీడియాలో గుర్తు చేస్తున్నారు.

## రైలులో గుండెపోటుతో

# దివ్యాంగ క్రికెటర్ మృతి

పంజాబ్‌కు చెందిన వీల్‌చైర్ క్రికెటర్ విక్రమ్ ట్రైన్‌లో ప్రయాణిస్తుండగా గుండెపోటుతో మరణించాడు. గ్వాలియర్‌లో జరిగే ఓ టోర్నీలో పాల్గొనడానికి లుదియానా నుంచి గ్వాలియర్‌కు ట్రైన్‌లో వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు తెలిపారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 39 ఏళ్ల విక్రమ్ పంజాబ్ వీల్‌చైర్ క్రికెట్ జట్టులో సభ్యుడు. మధ్యప్రదేశ్ వీల్‌చైర్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న టోర్నీకి బుధవారం సహచరులతో కలిసి విక్రమ్ రైలులో గ్వాలియర్‌కు బయల్దేరాడు. రైలు ఢిల్లీ దాటిన తర్వాత విక్రమ్ అస్వస్థతకు గురయ్యాడు. ఆ తర్వాత అతని పరిస్థితి క్షీణిస్తూ వచ్చింది. ట్రైన్ మధుర స్టేషన్‌కు వెళ్లేవరకు అప్పటికే విక్రమ్ మృతి చెందినట్టు రైల్వే అధికారులు ధ్రువీకరించారు. ట్రైన్ మధుర స్టేషన్‌కు 90 నిమిషాలు ఆలస్యంగా చేరుకున్నట్టు పలు కథనాలు వెల్లడించాయి. అత్యవసర వైద్య సహాయం కోసం రైల్వే హెల్ప్‌లైన్‌ను సంప్రదించినా ఎలాంటి సహాయం అందలేదని విక్రమ్ సహచరులలో ఒకరు తెలిపారు. విక్రమ్ తమ కళ్ల ముందు నొప్పితో విలవిలలాడిపోయాడని, సహాయం కోసం అర్థించినా ఎవరూ రాలేదని చెప్పారు. ఈ ఘటన వల్ల ఇండియన్ రైల్వే అత్యవసర వైద్య వ్యవస్థ పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.






## టెస్టు రిటైర్మెంట్

# మా నాన్నకు నచ్చలేదు

రోహిత్ శర్మ ఇంగ్లండ్ పర్యటనకు ముందు అకస్మాత్తుగా టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది.నిజానికి బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత రోహిత్ అత్యుత్తమ ఫామ్‌లో లేకపోయినా టెస్ట్ క్రికెట్ కొనసాగించాలనుకున్నాడు! అందుకే బీసీసీఐ (%బ్బ్పు।%) ఆదేశాల మేరకు రంజీ ట్రోఫీలో కూడా పాల్గొన్నాడు. కానీ ఉన్నట్టుండి సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. హిట్ మ్యాన్ చేసిన ఈ ప్రకటన కేవలం అభిమానులనే కాకుండా, తన తండ్రిని కూడా బాధ పెట్టింది! ఛతేశ్వర్ పుజారా భార్య పూజ రాసిన 'ది డైరీ ఆఫ్ క్రికెటర్స్ వైఫ్' అనే పుస్తక ఆవిష్కరణ ముంబయి వేదికగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మాటామంతీలో రోహిత్.. తన తండ్రి టెస్ట్ క్రికెట్‌ను ఎంతగా ఆరాధిస్తాడో వెల్లడించాడు. తాను టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడాన్ని ఆయన పూర్తిగా అంగీకరించలేదని వివరించాడు. 'మా నాన్న.. ఒక ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో పనిచేసేవారు. మా కోసం ఆయన ఎన్నో త్యాగాలు చేశారు. ఆయనకు టెస్ట్ క్రికెట్ అంటేనే ఇష్టం. నేను వన్డేలో 264 పరుగులు చేసిన రోజు నాకు ఇప్పటికీ గుర్తుంది. అప్పుడు మా నాన్న నుంచి నాకు పెద్దగా ప్రశంసలు రాలేదు. కానీ నేను టెస్ట్ క్రికెట్‌లో 30, 40, 50, 60 పరుగులు చేసినప్పుడు కూడా ఆయన ఆ రన్స్ గురించి నాతో వివరంగా మాట్లాడేవారు. టెస్ట్ క్రికెట్‌పై ఆయనకున్న ప్రేమే ఇందుకు నిదర్శనం. అందుకే నేను సుదీర్ఘ ఫార్మాట్‌కు రైటైర్మెంట్ ప్రకటిస్తే మొదట ఆయనకు నచ్చలేదు. కానీ తర్వాత ఆయన కూడా నా నిర్ణయాన్ని అంగీకరించారు' అని రోహిత్ శర్మ వివరించాడు.

CITIZENS TIMES TELUGU DAILY Printed, Published and Owned by M.S.R.PATNAIK, D.NO.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, isakhapatnam-530016, Printing at Padmaja Printing Press, D.No.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, Visakhapatnam-530016, Andhra Published D.No.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, Visakhapatnam-530016, Chief Editor SANDEEP KUMAR, Cell No: 99664 47776 RNI No: APTEL 28868/2009